
# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 24, మార్చి 2023 16 పేజీలు




2వ...

## మహిళలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**ఆరోగ్య మహిళా కేంద్రం, కంటి వెలుగు శిబిరంను తనిఖీ చేసిన కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణారెడ్డి**

కట్టంగూర్, మార్చి 23, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మహిళలను సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయడమే

# అన్నదాతలకు.. అన్నీ కష్టాలే..



- రైతులకు కడగండ్లు మిగిల్చిన వడగండ్లు
- నివేదికల్లోనే పరిహారం
- ఏడేండ్లుగా ఎదురుచూపులే
- లబోదిబోమంటున్న రైతు కుటుంబాలు



**గుండాల ప్రభాతవార్త:** అకాల వర్షాలు రైతాంగాన్ని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏటా కోలుకోలేని దెబ్బ తీస్తూనే ఉన్నాయి. గడిచిన ఏడేళ్లుగా అటు వడగండ్ల వానలు, అకాల వర్షాలు అన్నదాతలను కోలు కోనిదెబ్బ తీస్తున్నాయి. దెబ్బతీన్న పంటల ను గ్రామాల వారిగా వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బంది పరిశీలించి వివరాలను సేకరించారు. సదరు వివరా లను జిల్లా కలెక్టర్ పంపించారు. ఏడేళ్లు గడిచిపోతున్నా దెబ్బతిన్న పంటలకు పరిహారం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. 2016 సీజన్ నుంచి 2022 వరకు లక్షల ఎకరాల్లో పంటల నష్టం జరిగిన ప్రభుత్వం పైసా చెల్లించలేదు.

ఏటా పంటల నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు సర్వేలు చేసి నివేదికలిచ్చినా ప్రభుత్వం పట్టించు కోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు ఇచ్చి పరిహారం ఆపేశారని ప్రతి పక్ష నాయకులు మండి పడుతున్నారు. ఇదిలా ఉండగా ఒకవైపు వడగండ్ల వర్షాలు తోడవడంతో వ్యవసాయ రైతాంగం కుదేలవుతుంది. 2013 అక్టోబర్, 2016 ఏప్రిల్, మే, సెప్టెంబర్, అక్టోబర్, 2018 ఏప్రిల్, మే, 2020 ఏప్రిల్, మే, సెప్టెంబర్, అక్టోబర్, 2021

2 లో..



# దీక్షాదక్షతకు ప్రతీక.. రంజాన్

**వేములపల్లి, ప్రభాతవార్త :** ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు ఆచరించే రంజాన్ మాసం ఆరంభమైంది.నెలవంక బుధవారం కనిపించడంతో గురువారం నుంచి ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు ప్రారంభించారు.ఖురాన్ నియమావళి ప్రకారం రంజాన్ నెల ప్రారంభం నుంచి ముగిసే వరకూ ప్రతి రోజు ముస్లింలు ఉప వాస దీక్ష పాటించాలి.ముస్లిం సోదరులకు పవిత్రమైనది ఈమా సం. దైనందిక జీవితాల్లో తెలిసో తెలియకో చేసిన పాపాల ను కడికేసు కోవడమే కాకుండా పుణ్యాలు మూటకట్టుకునే అవకా శాన్ని అల్లాహ్ రంజాన్ రూపంలో తమకిచ్చారని ముస్లింల నమ్మకం.

- మానవాళికి మార్గదర్శకం
- పాప ప్రక్షాళనకు అవకాశం
- దివ్యఖురాన్ అవతరించిన మాసం
- ప్రారంభమైన రంజాన్ దీక్షలు

### ఉపవాస దీక్ష వైశిష్ట్యం...

ఉపవాసం నరకం నుంచి రక్షించే కవచం.. ఉపవాస దీక్ష వల్ల సహనగుణం పెరుగుతుంది.. మానవుని ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతుంది..ఆహారం తినకుండా కడుపు ఎండకట్టడం వల్ల ఆకలి విలువ తెలుస్తుందని ముస్లిం మతపెద్దలు చెపుతున్నారు. రంజాన్ ఉపవాసాల సందర్భంగా ఇచ్చే సహారీ, ఇఫ్తార్ విందులు సమానత్వ భావనను, ఐక్యతను పెంచుతాయి. అలాగే ముస్లింలు తమ సంపాదనలో జకాత్ పేరిట దానం చేస్తారు. ఎవరు ఎంతమేర దానం చేయాలన్న అంశంపై స్పష్టమైన మార్గ దర్శకాలు ఉన్నాయి.దీంతో పాటు ఫిత్రా పేరిట కొంత మొత్తాన్ని దానం ఇస్తారు. ఈసందర్భంగా మసీ దుల్లో ఏతేకాఫ్ వ్రతాన్ని పాటిస్తారు.ప్రతిరోజూ ఐదు పూటలా చేసే నమాజుకు తోడుగా అదనంగా తరావీహ్ నమాజ్ చదవాలని ఇస్లాం నిర్దేశిస్తోంది.ఇలా చేయడం వల్ల మానవుడు చేసిన పాపాలను అల్లా క్షమిస్తాడని భావి స్తారు.అందుకే దైనందిక జీవితంలో ఎవరెంత బిజీగా ఉన్నా తరావీహ్ నమాజును రాత్రి వేళల్లో చదువుతారు.

### 70రెట్ల పుణ్యఫలం...

2లో...

# ఆయుష్మాన్ భారత్ నమోదు అంతంత మాత్రమే



2లో...

- నమోదుకు వారం రోజుల్లో ముగియనున్న గడువు
- రేషన్‌కార్డులో పేరుంటేనే అర్హత
- అవకాశం కోల్పోతున్న కొందరు దరఖాస్తుదారులు

ప్రభాతవార్త-నల్లగొండ

తెల్ల రేషన్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ రూ.5లక్షల వరకు విలువైన వైద్యసేవలు కార్పోరేంట్ స్థాయిలో అందిం చడానికి కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రవేశపెట్టింది. . రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ కింద రూ.2లక్షల వరకే వైద్యఖర్చులు చెల్లించేవారు. రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ పథకాలు



16లో...

## సీసీ కెమెరాల ప్రాముఖ్యతను తెలియజేయాలి : ఎస్పీ



16లో...

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

- కోర్టు కేసుల్లో శిక్షల శాతం మరింత పెరిగేలా కృషి చేయాలి
- జిల్లా పోలీస్ అధికారి అపూర్వరావు

## వరస దెబ్బలతో వణికిపోతున్న వ్యవసాయ రైతాంగం

**(మొదటి పేజీ తరువాయి..)**

సెప్టెంబర్, అక్టోబర్ 2022, జూలై, అక్టోబర్‌లలో కురిసిన వర్షాలు చేసుకున్న పంటలను కంటికి రెప్పలా కాపాడుకున్న కళ్ళెదుటనే వడగండ్ల వానలు దోచుకుపోయాయి. ఆరుగాలం శ్రమించిన పంటలు చేతికి అందే దశలోనే నెలపాలు కావడంతో చేసిన అప్పులు ఎలాతీర్చాలని రైతుకుటుంబాలు బోరున విలపిస్తున్నాయి. కనీసం యాసంగి పంటలైన సకాలంలో చేతికొస్తాయని గంపెడే ఆశలతో సేద్యానికి శ్రీకారం చుడితే ఆకాల వర్షాలు నిట్టనిలువునా దోచుకోవడంతో అన్నదాతలు ఆగమాగం అయ్యారు. ప్రతి ఏటా ఇదే తరహాలో వడగండ్ల వాన బీభత్సం సృష్టించి పంటలకు అపార నష్టం వాటిల్లినా నయాపైస పరిహారం రైతులకు అందిన దాఖలాలు లేవని, రైతు కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. సంఘటనలు జరిగినప్పుడు రాజకీయ నేతలు, అధికారులు చేసే హంగామా అంత ఇంత కాదు. అప్పుడే బాధిత కుటుంబాల అర్థిక సహాం అందించినంత వాతావరణం సృష్టించారు. ఆచరణలో మాత్రం తమ గోస తీర్చే నాధుడే కరువయ్యారని బాధిత కుటుంబాలు కన్నీళ్లపర్యంతం అవుతున్నారు. వడగండ్ల వానతో పండ్ల తోటలు సైతం పూర్తిగా దెబ్బతిన్నా కనికరం చూపే నాధుడే కరువయ్యారు. నమ్ముకున్న తెల్లబంగారాన్ని సైతం గతంలో కురిసిన భారీ వర్షాలు నట్టేట ముంచాయి. ఇటీవల కురిసిన వడగండ్ల వానలు చేతికి కందాల్సిన వరి పంటలను పూర్తిగా నాశనం చేశాయి. ఇది ఇలా ఉంటే 2020 అక్టోబర్, సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలతో అన్నదాతలు కోలుకోకుండా నష్టపోయారు. అప్పుడు గుండాల మండలంలో సుమారుగా 3054 ఎకరాల్లో వరి పంటలు, 7311 ఎకరాల్లో పత్తి పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు నివేదికలు పంపించారు. దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని వ్యవసాయ రైతాంగం నెత్తినోరు బాదుకుంటున్న కనికరం చూపేనాధుడే కరవయ్యారు. దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇవ్వకుండా అధికారులు నివేదికలకే పరిమితం అయ్యారు. అటు వడగండ్ల వానాలతో ఇటు అతి భారీ వర్షాలతో అతలాకుతలమైన రైతు కుటుంబాలకు బాసటగా నిలవడంలో పాలకులు విఫలమవుతున్నారని రైతు కుటుంబాలు ఆరోపిస్తున్నారు. రైతుల ఆశలకు అకాల వడగండ్ల వర్షాలు ప్రతి యేటా కళ్లెం వేస్తున్నాయి.

2016 నుంచి 2022 వానాకాలం సీజన్ వరకు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం నుంచి ఏరూపంలోనూ పరిహారం రాలేదు. 2019 యాసంగి, 2020 వానాకాలం సీజన్‌లో మునుపెన్నడూ లేని విధంగా వర్షాలు కురవడంతో జిల్లా రైతులు భారీగా నష్టపోయారు. అకాల వర్షాల కారణంగా 2016 వానాకాలం సీజన్ నుంచి 2020 వానాకాలం సీజన్ సుమారుగా 74,600 ఎకరాల్లో వరి పంట దెబ్బతింది. మరో 15వేల ఎకరాల్లో పత్తి, కంది పంటలను రైతులు నష్టపోయారని అధికారులు లెక్కలు వెల్లడిస్తున్నాయి.

కాగా గత శనివారం రాత్రి కురిసిన అతి భారీ వడగండ్ల వానకు మండలంలోని పెద్దపడిశాలలో 404 మంది రైతులకుగాను 680 ఎకరాలు, తుర్కలాశాపురంలో 335 మంది రైతులకు గాను 485 ఎకరాలు, వంగాల గ్రామంలో 239 మంది రైతులకు గాను 439 ఎకరాలు, పాచిల్లగ్రామంలో 160 రైతులకుగాను 400 ఎకరాలు, అంబాల గ్రామంలో 200 ఎకరాలు గాను 320 ఎకరాలు, బండకొత్తపల్లి గ్రామంలో 510 ఎకరాలకు 920 ఎకరాల్లో, వస్తకొండూరు గ్రామంలో 520 మంది రైతులకుగాను 980 ఎకరాల్లో వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నట్లు స్థానిక వ్యవసాయ అధికారుల ప్రాథమిక నివేదికలు తయారు చేసారు.

అలాగే 74 ఎకరాల్లో మామిడి పంటలు పూర్తిగా దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గత ఏడేళ్లుగా వ్యవసాయ రైతాంగాన్ని కోలుకోకుండా దెబ్బ తీసిన అకాల వర్షాలు అతి భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటలకు ఆపన్న హస్తం అందించి ఏ మేరకు అన్నదాతలకు బాసటగా నిలుస్తారోవేచి చూడాల్సిందే.

## దీక్షాదక్షతకు ప్రతీక రంజాన్

**(మొదటి పేజీ తరువాయి..)**

రంజాన్‌లో మనంచేసే ప్రతి పుణ్యకార్యక్రమానికి 70రెట్లు అధికంగా ప్రతిఫలం లభిస్తుందని మహ్మద్ ప్రవక్త చెప్పారట.మనం రూపాయి దానం చేస్తే రూ.70 దానం చేసినంత పుణ్యం లభిస్తుందట.అందుకే ఈనెలలో ప్రతి ముస్లిం తన స్థోమతకు అనుగుణంగా దానధర్మాలు చేస్తుంటారు.

### చెడు పనులకు దూరం...

ఉపవాసి సమస్త చెడుపనుల నుంచి దూరంగా ఉండాలి.కళ్లతో చెడు చూడకూడదు..చెవులతో చెడు వినకూడదు..నోటితో చెడు మాట్లాడకూడదు..అబద్ధం ఇతరుల గురించి చాడీలు చెప్పకూడదు..కాళ్లు చేతులను చెడు పనులకు ఉపయోగించకూడదు..మనస్సులో చెడు ఆలోచనలు రానీయ కూడదు..వ్యాపారంలో మో సం చేయకూడదు..ఎదుడివాడి హక్కులను గౌరవి ంచాలి.. ఉపవాసం ఉండే వాళ్లు సీరియళ్లు,సినిమా పాటలు చూడటం చూస్తూ గడిపేయడం తప్పేనని ముస్లిం పెద్దలు చెపుతున్నారు.

### రంజాన్ నెలలో అల్లాహ్ ఇచ్చే వరాలు...

రంజాన్ నెలలో అల్లాహ్ స్వర్గం ద్వారాలను తెరచి ఉంచుతాడు,నరకాన్ని మూసివేస్తాడు.అంతేకాక షైతాన్‌ను (మనిషితో తప్పులు చేయించి దైవం నుంచి దూరం చేసేందుకు యత్నించే దుష్టశక్తి) సంకెళ్లలో బంధించి సముద్రంలో పడేస్తాడని ముస్లిం మత గ్రంథాలు చెపుతున్నాయి.

### రోజా ప్రయోజనాలు...

ఉపవాసదీక్షను ఉర్దూలో రోజా అంటారు.రోజా ఉండే వ్యక్తి ప్రాతఃకాలం కంటే ముందే ఆహారం తీసుకుంటారు.ఈ భోజనాన్నే సహోరా అంటారు

ఉపవాసం పాటించడం వల్ల ఆధ్యాత్మిక,సామాజిక,వైద్య పరమైన లాభాలున్నాయని నిపుణులు చెపుతున్నారు.ఉపవాసం వల్ల సహనం,ఓర్పు పెరుగుతాయని, ఆకలి,దప్పులు ఎదుర్కొనే శక్తి లభిస్తుందని, శాంతి సంతృప్తులు అలవాటు పడి మా నసిక ఆందోళనలు దూరమవుతాయంటున్నారు. రోజా పాటించడం వల్ల ముస్లింల సముదాయంలో క్రమ శిక్షణ, ఐకమత్యం పెంపొందుతాయని నిపుణులు చెపు తున్నారు. వీటి వల్ల సమాజంలో స్నర్థలు దూరమై శాం తి, స్నేహం విరబూసి సామాజికంగా మేలు జరు గు తుందంటున్నారు. అంతేకాక ఉపవాసం పాటించడం వల్ల జీర్ణకోశ వ్యవస్థ పనితీరు గణనీయంగా మెరుగు పడుతుందని వైద్యులు చెపుత ఉన్నారు. అజీర్తి సమస్య లు దూరమవుతాయంటునానరు. శరీరంలోని అనేక వ్యర్థపదార్థాలు దూరమై పరిశుభ్రమవుతుందని వైద్యులంటున్నారు.

### రంజాన్ ఉపవాసాలు వీరికి మినహాయింపు...

ముస్లింలు రంజాన్ నెలలో రోజాలు తప్పనిసరి అయినా కొందరికి దేవుడు మినహాయింపు నిచ్చాడు.చిన్నపిల్లలు,బాటసారులు,వ్యాధిగ్రస్తులు,వృద్ధాప్యం అధికమైనవారు.గర్భిణులు,బాలింతలు,మతి స్థిమితం లేనివారు.అరుద్ధావస్థ(రుతుస్రావం)లో ఉన్న స్త్రీలకు మినహాయింపు ఉంది.

### ఆకలి తీర్చినా ఉపవాసం ఉన్నట్టే...

ఇస్లాం నియమాల ప్రకారం 12సంవత్సరాలు దాటిన ప్రతివ్యక్తి ఉపవాసం చేయాల్సిందే.శరీరంలో సత్తువ ఉన్నంతవరకూ విధిగా 'రోజా' పాటించాలి.ఇందులో ఆడ,మగ అన్న తేడాలేదు.ఇదే విషయాల్ని ఖురాన్ చెబుతోంది.అయితే తీవ్ర అనారోగ్యం,శరీరంలో సత్తువలేక బాధపడేవారికి,ప్రస్తుతం కోల్పోయిన ఉపవాస అవకాశాల్ని మళ్లీ పూర్తిచేస్తామో..లేదో..? అన్న సందేహం ఉన్నవారికి రంజాన్ నెలలో వెసులుబాటు ఉందంటున్నారు.మత పెద్దలు.

అదిఎలాగంటే...ఇస్లాం సూత్రాల ప్రకారం వృద్ధులు, సత్తువ లేనివారు తాము ఉపవాసం చేయలే కపోతే...తోటివారి ఆకలిని తీర్చాలి.వారు ఎవరన్నది చూడకూడదు.నిరుపేద అయితే చాలు.అతనికి రోజు 1.75 కేజీల గోధుమలను గానీ,మార్కెట్లో అవి ఎంత విలువ చేస్తాయో అన్ని రూపాయలనుగానీ ఇవ్వాలి.ఈ విషయాల్ని ఎవరికీ చెప్పకూడదు.అంతేకాదు.తాము ఉపవాసంలో లేమన్న విషయం ఎదుటి వ్యక్తికి తెలియకూడదు.నిత్యం ప్రార్థనలు చేయాలి.దివ్య గ్రంథం పఠిస్తూ నమాజు చేయాలి.అక్కరలో ఉన్నవారికి, అభాగ్యులకు సేవ చేయడం కూడా దైవారాధనే.

### మానవత్వపు పరిమళం 'జకాత్'...

రంజాన్ మాసం మానవత్వాన్ని పరిమళింపజేస్తుంది. సాటి పేదలకు సహాయం చేయాలనే స్ఫూర్తిని కల్గిస్తు ంది.ఈ నెలరోజుల్లో 'జకాత్' పేరిట విధిగా పేదలకు దాన ధర్మాలు చేస్తే తమ ఆస్తిపాస్తులకు రక్షణ ఉండ టంతో పాటు పుణ్యం లభిస్తుందని అనాదిగా ముస్లింలు ఆచరిస్తున్న సంప్రదాయం.ఆర్థిక తారతమ్యా లు లేకుం డా అందరూ సంతోషంగా రంజాన్ మాసాన్ని గడపాలనే ఈ సంప్రదాయమని ముస్లిం పెద్దలు అంటు న్నారు. రంజాన్ పర్వదినాల్లో ప్రవక్త బోధించినట్లుగా ప్రతి ముస్లిం తన సంపాదనలో 2.5శాతాన్ని పేదలకు దాన ధర్మాలు చేస్తుంటారు. ధన,వస్తు రూపంలో దానం చేయడాన్ని 'జకాత్' గా వ్యవహరిస్తారు.ధాన్యం రూప ంలో దానం చేయడాన్ని 'ఫిత్రా'గా వ్యవహరిస్తారు. కులమ తాలకు అతీతంగా అర్హులైన ప్రతివ్యక్తికి 'జకాత్' ఇస్తారు.

## ఆయుష్మాన్ భారత్ నమోదు అంతంత మాత్రమే

**(మొదటి పేజీ తరువాయి..)**

వీలీనం కావడంతో రూ.5లక్షల వరకు విలువైన చికిత్సలు పొందే వీలుంది. ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన కింద రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డు ట్రస్ట్ ద్వారా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులు జారీ చేస్తున్నారు.

### ఆయుష్మాన్ భారత్ నమోదు అంతంత మాత్రమే..

ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన లేక జనం నమోదుపై దృష్టిపెట్టడం లేదు. దీనిపై ఉమ్మడి జిల్లాలో విస్తృత ప్రచారం లేక చాలామంది కార్డులు తీసుకోవడం లేదు. ఉమ్మడి జిల్లాలో ఆహార భద్రత కార్డులున్నవారిలో ఇప్పటివరకు 25శాతంమంది మాత్రమే ఆయుష్మాన్ భారత్‌లో నమోదయ్యారు.కాగా ఈకార్యక్రమ గడువు ఈనెల 31తో ముగియనుండటంతో ఇప్పటికైనా నమోదు చేసుకుని కార్డు పొందాల్సి అవసరం ఉంది.

### ఆయుష్మాన్ భారత్‌కు అవకాశం కోల్పోతున్న దరఖాస్తుదారులు..

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజనకు అర్హత ఉన్నా కొందరు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంది. తెల్లరేషన్ కార్డులందరూ దీనికి అర్హులు. కొత్త కార్డుకోసం కొందరు, తమ పిల్లల పేర్లను చేర్చాలని మరికొందరు దరఖాస్తు చేసుకున్నారు. ఏళ్ల గడుస్తున్నా ప్రభుత్వం కొత్తవి మంజూరు చేయలేదు. ఈనెల 31లోపు దరఖాస్తు చేసుకున్నవారికే అర్హత ఉండటంతో తమ పరిస్థితి ఏంటని బాధితులు ప్రశ్నిస్తున్నారు. అయితే అధికారులు మాత్రం కొత్త కార్డు వరకు వేచి చూడాల్సిందేనని చెబుతున్నారు.

### దేశంలో ఎక్కడైనా సేవలు:

ఆయుషా ్మన్ భారత్ కార్డు కలిగి ఉంటే దేశంలోని ఏ ప్రాంతంలోనైనా ఉచిత వైద్యసేవలు పొందడానికి వీలుంది. కుటుంబంలోని ప్రతి ఒక్కరికి వేర్వేరుగా ప్రత్యేక కార్డులు అందజేస్తారు. మొత్తం 1886 రకాల చికిత్సలు చేస్తారు. ప్రధానంగా మోకాలి చిప్ప మార్పిడి, కిడ్నీ, గుండె, కాలేయ వ్యాధులు, ఇతర జబ్బులకు శస్త్రచికిత్సలు చేయించుకోవచ్చు. తెల్లరేషన్ కార్డు ఉన్న కుటుంబాల్లో శిశువు నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ ఖార్డు పొందేందుకు అర్హులు.



**ఇతర రాష్ట్రాల వారికి ఇక్కడ వైద్య సేవలు పొందవచ్చు...**

ఆయుష్మాన్ భారత్ కార్డు ఉన్నవారు దేశంలో ఎక్కడైనా వైద్య సేవలు పొందే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లాలో ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కుటుంబాలు అనేకం జీవనం సాగిస్తున్నాయి. అలాంటి వారందరూ వారి రాష్ట్రాల్లోని ఆహారభద్రత కార్డు ద్వారా ఆయుష్మాన్ భారత్‌కు అనుసంధానం చేసుకుని కార్డు పొందితే స్థానికంగానూ ఉచిత వైద్యం పొందే వీలుంది. ముఖ్యంగా మోకాలి చిప్ప మార్పిడి, కిడ్నీ, గుండెమార్పిడి, కాలేయ వ్యాధులకూ ఈకార్డు ద్వారా చికిత్స చేయించుకోవచ్చు.

### కార్డు పొందండి ఇలా...

ఆహారభద్రత కార్డు ఉన్నవారు ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డును తీసుకొని సాధారణ సేవా కేంద్రాలకు (కామన్ సర్వీసు సెంటర్) వెళ్లి లేదా ఆరోగ్యశ్రీ అనుబంధ ఆసుపత్రుల్లో పనిచేసే ఆరోగ్యమిత్రలు, ఏఎన్ఎంలను సంప్రదించాలి. శిబిరం వద్దకు వెళ్లే ఫొటో తీసుకుంటారు. సమగ్ర వివరాలు నమోదు చేసుకొని ఈకెవైసి ప్రక్రియ పూర్తిచేస్తారు. అనుసంధానం చేయగానే ఆధార్ కార్డులో ఉన్న ఫోన్ నంబర్‌కు ఓటిపి వస్తుంది. ఓటిపి నంబర్ నమోదు చేయగానే ప్రక్రియ మొదలవుతుంది. కుటుంబ సభ్యుల ఫొటోలు తీసుకొని వివరాలు నమోదు చేస్తారు. అర్హులైన కుటుంబ సభ్యులందరికీ కార్డులు వస్తాయి. నమోదయ్యాక ఇంటికి పోస్టు ద్వారా ఆరోగ్య కార్డు వస్తుంది. లేదంటే సిఎస్‌సి వద్ద డైన్‌లోడ్ చేసుకోవచ్చు. కార్డు పొందిన తర్వాత నుంచి వైద్య సేవలు పొందవచ్చు.

## మహిళలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం..

**(మొదటి పేజీ తరువాయి..)**

లక్ష్యంగా ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణారెడ్డి అన్నారు. గురువారం కట్టం గూర్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కేంద్రం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మహిళా ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు మహిళా దినోత్సవం రోజున మహిళా ఆరోగ్య కేంద్రా లను ప్రారంభించారు.నకిరేకల్ నియోజకవర్గంలో కట్టంగూర్ మండల పిహెచ్‌సిలో ప్రారంభించారు. ఆరోగ్య పరీక్షలకు ఎంత మంది మహిళలు వస్తున్నారు, ఎంత మహిళలకు పరీక్షలు నిర్వహిస్తున్నారు, ఎంత మంది జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారు తదితర విషయాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.జిల్లా లో ఆరు నియోజక వర్గాల్లో ఆరు మహిళా కేంద్రాలలో మార్చి 21న మంగళవారం 394 మందికి, అంతకు ముందు మంగళ వారం 304 మందిని స్క్రీన్ చేసి అవసరమైన వారికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసినట్లు,చికిత్స అవసరం వున్న వారిని రిఫరల్ కు పంపినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కొండల్ రావు తెలిపారు. కట్టంగూర్ పి.హెచ్.సి.ఆరోగ్య మహిళా కేంద్రం లో ప్రతి మంగళ వారం 50మందిని స్క్రీన్ చేసి 10 మంది కి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు,చికిత్స అవసరం అయిన వాటిని జిల్లా ఆసుపత్రికి పంపిస్తున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారి మహిళా ఆరోగ్య కేంద్రాల ద్వారా 8 విభాగాల్లో మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి తదుపరి చికిత్సను పూర్తి ఉచితంగా అందించేందుకు ఆరోగ్య మహిళా కేంద్రాలు దోహదపడతాయని అన్నారు. మహిళ ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం అనే లక్ష్యంతో మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రత్యేకంగా ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించిందని ఆయన తెలిపారు.నియోజకవర్గం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు ఆరోగ్య మహిళా కేంద్రం నిర్వహణ పట్ల విస్తృత ప్రచారం నిర్వహించి, మహిళలందరికీ వైద్య సేవలు అందే విధంగా కృషి చేయాలని ఆమె అన్నారు. ప్రాథమిక దయాగ్నాస్టిక్, క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మ పోషక లోపాలు, మూత్ర నాళ ఇన్ఫెక్షన్ లు, పి.ఐ.డి., పిసిఓఎస్., కుటుంబ నియంత్రణ, రుతుస్రావ సమస్యలు, మెనోపాజ్ మేనేజ్మెంట్, లైంగిక వ్యాధులు, శరీర బరువు అంశాలు ఆరోగ్య కేంద్రంలో పరీక్షించడం జరుగుతుందని తెలిపారు. క్లినిక్ కు వచ్చే మహిళల వివరాలను ప్రత్యేక యాప్ లో పకడ్బందీగా నమోదు చేయాలని, యాప్ లో నమోదు చేస్తున్న వివరాలను ఆయన పరిశీలించారు. అవసరమైన వైద్య చికిత్సల కోసం రిఫరల్ చేసిన కేసులను ఆశా కార్యకర్తల ద్వారా ఫాలోఅప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలు ఆరోగ్య మహిళా కేంద్రంలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం

అయిటిపాముల గ్రామం లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేశారు.ప్రతి రోజూ నిర్వహిస్తున్న కంటి వెలుగు పరీక్షలు వివరాలు,కళ్లద్దాలు పంపిణీ,స్టాక్ వివరాలు తెలుసుకున్నారు.శిబిరం లో నిన్న సరాసరి 140 మందికి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పి.హెచ్.సి.వైద్య అధికారి తెలిపారు.కంటి వెలుగు శిబిరం పరిధి లో 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగించి కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కొండల్ రావు,డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.లోకసాని వేణుగోపాల్ రెడ్డి, మండల వైద్యాధికారిణి డాక్టర్ బి.శ్వేత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని నిరసన

నడిగూడెం, మార్చి 23 (ప్రభాతవార్త)

యుఎస్‌పిసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపు మేరకు ఈ నెల 24న జిల్లా ట్రెజరరీ కార్యాలయాల ముందు పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని కోరుతూ చేపట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. భిక్షం అన్నారు. బడ్జెట్ ఉన్నప్పటికీ మూడు మాసాలుగా ఎయిడెడ్ టీచర్ల వేతనాలు ఇవ్వడం లేదన్నారు. సప్లిమెంటరీ వేతనాలు, సెలవు జీతాలు, పిఆర్‌సి బకాయిలు, మెడికల్ రీఎంబర్స్‌మెంట్, పెన్షన్ బకాయిలు నెలల తరబడి మంజూరు కావడం లేదన్నారు. ఎయిడెడ్ జీతాలు, పెండింగ్ బిల్లులన్నీ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా ట్రెజరరీ కార్యాలయం ముందు జరపతలపెట్టిన నిరసనలో ఉపాధ్యాయులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 28న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి మహాధర్నాకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలిరావాలని భిక్షం కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండి మౌలానా, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామినేని సతీష్, పి. కృష్ణయ్య ఉన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

నడిగూడెం, మార్చి 23 (ప్రభాతవార్త)



మండలంలోని చెన్నకేశవాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది. వివిధ పోస్టుల్లో విద్యార్థులు చక్కగా వ్యవహరించారు. విద్యాశాఖ మంత్రి, డీఈవో, ఎం ఈవో, ప్రధానోపాధ్యాయుడు తదితర పోస్టుల్లో ప్రతిభను కనబరిచారు. ముగింపు సమావేశంలో గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు సురేష్, శ్రీలత బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి

నడిగూడెం, మార్చి 23 (ప్రభాతవార్త)




మండలంలోని కరివిరాల గ్రామంలో భగత్‌సింగ్ 92వ వర్ధంతి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కార్యదర్శి కేసగాని భద్రయ్య, నాయకులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన నిర్వహించిన పాత్ర ఎనలేనిదన్నారు. ఆయన బలిదానం నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు. భగత్‌సింగ్ పోరాటాలు ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు మహ్మద్ హుస్సేన్, నజీర్, ఉమర్‌పాషా, వెంకటేష్, ఆసిఫ్, నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు బస్‌పాస్ కార్డుల పంపిణీ

అనంతగిరి, మార్చి 23 (ప్రభాతవార్త)



ఆర్టీసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికలాంగుల ఉచిత బస్‌పాస్ కార్డులను గ్రామ సర్పంచ్ బుజ్జి శ్రీనివాస్ వికలాంగులకు పంపిణీ చేశారు. మండల పరిధిలోని కొత్తగోల్‌తండా గ్రామంలో 15 మంది వికలాంగులకు ఉచిత బస్ పాస్ కార్డులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు శంకర్, దుర్గాప్రసాద్, కృష్ణ, బీకు, నంద, కోటేశ్వరరావు, సైదులు, వికలాంగులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

కోదాడ రూరల్, మార్చి 23 (ప్రభాతవార్త)



తెలంగాణలో ప్రతి గడపకు కెసిఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో గురువారం నిర్వహించిన బిఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ పంపిన సందేశాన్ని పార్టీ శ్రేణులకు ఆయన చదివి వినిపించారు. ఆత్మీయ సమ్మేళనాలు క్షేత్ర స్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేసుకోవడం కోసం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ పథకాలు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రతిపక్షాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి తట్టుకోలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. క్షేత్ర స్థాయిలో బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకోవడం ఆత్మీయ సమ్మేళనాల లక్ష్యమన్నారు. కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలని, ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను సీఎం కెసిఆర్ అమలు చేస్తున్నారన్నారు. ప్రతి గడప గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ప్రజలకు వివరించాలన్నారు. ప్రతిపక్షాలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ప్రతిపక్షాల అసత్య ఆరోపణలను కార్యకర్తలు తిప్పి కొట్టాలన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో సుమారు 6000 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు - మన బడి పథకం కింద రూ. 1.20 కోట్ల వ్యయంతో చేపడుతున్న పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతా కవితారెడ్డి, జడ్పీటీసీ కృష్ణకుమారి, వైస్ ఎంపిపి మల్లెల రాణి, నాయకులు అల్తాఫ్ హుస్సేన్, అనంతు సైదయ్య, మండలంలోని అన్ని సొసైటీల చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అన్ని గ్రామశాఖల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

మునగాల, మార్చి 23 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గోపిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నారాయణగూడెంలో రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోకపోవడం వలన ఏర్పడే కంటి జబ్బులను నిర్లక్ష్యంగా చేయకుండా కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేయించుకుని కంటి సమస్యలు రాకుండా కాపాడుకోవాలన్నారు. కళ్ళ పట్ల నిర్లక్ష్యం వహిస్తే శుక్లాలు ఏర్పడి ఆపరేషన్లకు దారి తీస్తాయని వాటిని ప్రారంభంలోనే ఉచితంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలలోని కంటి పరీక్షలు చేయించుకుని ఉచితంగా అందించే మందులు వాడుతూ కళ్ళను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, వినోద, కార్యదర్శి మోదాల రజిత, వార్డు సభ్యులు మంగయ్య, సీతయ్య, గోపాల్‌రెడ్డి, శంభమ్మ, ఉపేంద్ర, ఎఎన్ఎం మమత, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల, మార్చి 23 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో కోదాడ మండల పరిధిలోని యర్రవరం గ్రామానికి చెందిన వనపర్తి అనిల్, సరిత దంపతుల కుమార్తె యశస్వి పుట్టిన సందర్భంగా గురువారం విఎన్ స్పోర్ట్స్ అథ్లెటిక్ అకాడమీ హైదరాబాద్ పేరు మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుకు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనిల్, సరిత దంపతులు మాట్లాడుతూ తమ కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా అనాధాశ్రమంలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు తమ జీవితాల్లో ముఖ్యమైన పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవాల సందర్భంగా ఆడంబరాలకు వెళ్లి డబ్బు వృధా చేయకుండా అనాధాశ్రమంలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా వృద్ధులు, వికలాంగులు, అనాధలకు ఆసరాగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి సుధాకర్‌గౌడ్, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, తల్లోజు గోపి, సుధీర్, ఎస్. గోపి, మహేష్, వినోద్, అనేష్, గోపి, చారి, గోవర్ధన్, బిసి విద్యార్థి సంఘం నాయకులు సురగాని పరశురాం, బడేటి సాయి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలి

మునగాల, మార్చి 23 (ప్రభాతవార్త)



ప్రతి ఒక్కరు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని సిడిపివో విజయచంద్రిక అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కెజిబివిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సర్పంచ్ చింతకాయల ఉపేందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో మనం తినే బియ్యం, కూరగాయలు, పండ్లు, పాలు, ఆకుకూరలు మొత్తం కూడా పురుగు మందులు మోతాదుకు మించి వాడడంతో విషతుల్యం అవుతున్నాయన్నారు. అవి పూర్తిగా మానవాళి ఆరోగ్యానికి చేటు చేస్తున్నాయన్నారు. పూర్వకాలంలో పెద్దలు తిన్నటువంటి చిరుధాన్యాలను ఆహారంలో ప్రతి రోజు తీసుకోవడం ద్వారా రోగనిరోధకశక్తి పెరిగి దీర్ఘకాలిక వ్యాధులకు దూరంగా ఉండడానికి అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అంజమ్మ, ఎస్‌వో సునీత, ఎఎన్ఎంలు సుజాత, లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు సంధ్యారాణి, రూప, మణెమ్మ, ఎల్లమ్మ, కమల, మణి తదితరులు పాల్గొన్నారు.

## నూరు శాతం ఫలితాలు సాధించాలి

నడిగూడెం, మార్చి 23 (ప్రభాతవార్త)



మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలను తహసీల్దార్ నాగేశ్వరరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహిస్తుండడంతో తనిఖీ చేశారు. వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలని కోరారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి మెను సక్రమంగా అమలు చేయాలని సూచించారు. మన ఊరు - మన బడి పనులు కొనసాగుతున్నందున నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శౌరి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి టిడిపి కార్యక్రమం

*కోదాడ టౌన్, మార్చి 23 ప్రభాతవార్త*




మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు లక్ష్మీపురం గ్రామంలో గురువారం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపు మేరకు ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని గ్రామశాఖ అధ్యక్షుడు గౌని శ్రీనివాస్, వట్టికూటి సైదయ్యగౌడ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒరుగంటి ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ అసమర్ధ పాలన వలన 30 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ అంధకారమైందన్నారు. రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని నేటికీ హామీని నిలుపుకోలేదన్నారు. రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు అందించడం లేదని, నిరుద్యోగ యువతకు ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీ ఊసే లేదన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మారిందని, కనీసం ఉద్యోగులకు సకాలంలో వేతనాలు ఇవ్వలేని దుస్థితికి తీసుకువచ్చిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల కన్వీనర్ సాతులూరి గురవయ్య, కొల్లు నర్సయ్య, జనపనేని కృష్ణారావు, అమరారపు శ్రీమన్నారాయణ, పుట్టపాక గురవయ్య, ఎలుగూరి వెంకన్న, గౌని హుస్సేన్‌గౌడ్, పగిళ్ల రాములు, అలా ్వల ఎల్లమ్మ, గౌని రాణి తదితరులు పాల్గొన్నారు.

## భోజనశాల నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం

*నడిగూడెం, మార్చి 23 ప్రభాతవార్త*



స్థానిక శ్రీ షిర్డిసాయిబాబా మందిరంలో అన్నదానంలో భాగంగా భోజనశాల నిర్మాణానికి దాత ముందుకు వచ్చి లక్ష రూపాయలు విరాళం ప్రకటించాడు. భారత సేవా సహకార ఫోరం(బిఎస్ఎస్ఎఫ్) చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ గురువారం లక్ష రూపాయలు విరాళం అందజేసినట్లు శ్రీ సాయి ట్రస్టు అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య తెలిపారు. అయోధ్య శ్రీ రామ జన్మభూమి ట్రస్టు సభ్యులు డిఎస్ఎన్ మూర్తి చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కును అందజేశారు. దాత నడిగూడెంలో జన్మించారు. ఈ నేపధ్యంలో జన్మస్థలంపై ఉన్న మమకారంతో స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. 2008లో బిఎస్ఎస్ఎఫ్ స్థాపించి పేదల అభ్యున్నతికి ఆయన ఎంతగానో కృషి చేశారని ట్రస్టు సభ్యులు పేర్కొన్నారు. కరోనా సమయంలో కూడా సదరు సంస్థ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా ఆయనను సాయి సేవా సమితి ట్రస్టు సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో భూపతి రవికుమార్, పసుపులేటి భిక్షం తదితరులు పాల్గొన్నారు. బిఎస్ఎస్ఎఫ్ సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

*నడిగూడెం, మార్చి 23 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు అన్నారు. గురువారం మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శక్తి కేంద్ర ఇంచార్జి, సహ ఇంచార్జి, విస్తారక్‌లను నియమించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతైఊ కేంద్ర ప్రభుత ్వ పథకాలు ప్రజలందరికీ అందేలా చూడాలన్నారు. గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో బిజెపిని గెలిపించి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు షేక్ లతీఫ్, బండారు శోభారాణి, దేవరగట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను గడప గడపకు తీసుకెళ్లాలి

*కోదాడ రూరల్, మార్చి 23 ప్రభాతవార్త*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా గడప గడపకు తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన పట్టణ ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి గడపకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సూచించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఆదానీ, అంబానీలకు పేద ప్రజల సొమ్మును దోచిపెడుతుందని, రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలన పట్ల ప్రజలు విసుగు చెందారన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో సామాన్య ప్రజల బతుకు మోయలేని భారంగా మారిందన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్‌లకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చింత కుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు వంగవీటి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు కోటిరెడ్డి, షాబుద్దీన్, గంధం యాదగిరి, గరిణె శ్రీధర్, సుబ్బారావు, బాగ్దాద్, బాజాన్, కాంపాటి శ్రీను, దేగ శ్రీధర్, పాలూరి సత్య నారాయణ, మాతంగి బసవయ్య, లక్ష్మీ నారాయణ, రజనీకాంత్, రవినాయక్, సైదిబాబు, దాదావలీ, షమీ, ఖాజాగౌడ్, గులాం ఎస్‌దాని తదితరులు పాల్గొన్నారు.

## జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలి

*కోదాడ టౌన్, మార్చి 23 ప్రభాతవార్త*



ఈ నెల 25న కోదాడలో జరిగే జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగిన పార్టీ ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 17న వరంగల్‌లో బయలుదేరిన జన చైతన్య యాత్ర ఖమ్మం జిల్లాలో పర్యటిస్తూ 25న కోదాడ పట్టణంలోకి వస్తుందన్నారు. జన చైతన్య యాత్ర సందర్భంగా పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభను ప్రజలు, కార్మికులు, ప్రజాతంత్రవాదులు, ప్రజాసంఘాలు కలిపి జయప్రదం చేయాలన్నారు. ఈ జనచైతన్య యాత్రకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్, జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మిలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నరసింహారావు, ముత్యాలు, కాసాని కిషోర్, కర్ణకోటి నవీన్, వేనేపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

*కోదాడ రూరల్, మార్చి 23 ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పిట్టల భాగ్యమ్మ, డాక్టర్ బంకా వీరేంద్రధనాధ్‌లు పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులోని కెఎస్ అపార్టుమెంట్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోకపోవడం వలన ఏర్పడే కంటి జబ్బులను నిర్లక్ష్యంగా చేయకుండా కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేయించుకుని కంటి సమస్యలు రాకుండా కాపాడుకోవాలన్నారు. కళ్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శుక్లాలు ఏర్పడి ఆపరేషన్లకు దారి తీస్తాయని వాటిని ప్రారంభంలోనే ఉచితంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరంలోని కంటి పరీక్షలు చేయించుకుని ఉచితంగా అందించే మందులు వాడుతూ కళ్లను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తోమెట్రిస్టు లింగయ్య, ఎఎన్ఎంలు వీరలక్ష్మి, జయ, ఆశా వర్కర్లు రమణమ్మ, ముత్యాలరాణి, పద్మ, సుశీల, శైలజ, అపార్టుమెంట్ అధ్యక్షుడు ఒరుగంటి పాండు, కాళంగి వెంకటేశ్వర్లు, ప్రింట్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడు వంగవీటి శ్రీనివాసరావు, ఎస్‌వి రమణారావు, కూరుపాటి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి అవకాశాలు పెంచుకోవాలి

*కోదాడ రూరల్, మార్చి 23 ప్రభాతవార్త*



యువత స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలని, ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేట్ రంగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని నయానగర్ లో ఎస్‌విఎస్ ల్యాండ్ సర్వే ఏజెన్సీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సంస్థ నిర్వాహకులు తాము ఉపాధి పొందడమే కాకుండా మరి కొంత మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం స్వయం ఉపాధి అవకాశాలకు ప్రోత్సహిస్తుందన్నారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వా హకులు శశిధర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, చిలుకూరు జడ్పీటీసి బొలిశెట్టి శిరీష నాగేం ద్రబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు బత్తిని హనుమంతరావు, సామినేని ప్రమీల, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## జన చైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయండి

*చౌటుప్పల్, మార్చి 23 ప్రభాతవార్త*



భువనగిరిలో ఈ నెల 28న నిర్వహించే జన చైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్డాఉతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భువనగిరి ప్రాంతంలో ఉద్య మానికి వన్నె తెచ్చిన దుంపల మల్లారెడ్డి స్మారక భవనం ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. బిజెపి అనుసరిస్తున్న కారో ్పరేట్ విధానాలకు ఎండగడుతూ ప్రజా సంక్షేమానికై పాటుపడాలన్నారు. అధిక సంఖ్యలో బహిరంగ సభకు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్, బూర్గు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, తడక మోహన్, చెన్నబోయిన వెంకటేశం, కొండె శ్రీశైలం, పల్లె శివ, శ్రీనివాస్‌రెడ్డి, అంతటి అశోక్, బద్దం అంజయ్య, మాదగోని మారయ్య తదితరులున్నారు.

# పేద ప్రజల జీవితాలలో కంటి వెలుగులు నింపుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

మోత్కూరు, ప్రభాతవార్త :

పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టి వారి జీవితాలను వెలుగులు నింపడమే కాకుండా కంటి వెలుగు క్యాంపుల ద్వారా ఉచితంగా అద్దాలు ఇచ్చి కంటి ఆపరేషన్లు చేయించి వారికి ఆర్థికంగా కంటి వెలుగులు రాష్ట్ర ప్రభుత్వం నింపుతుందని తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కంచెర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మోత్కూరు మండలం తాటిమట్ల గ్రామంలో రైతు వేదిక భవన్‌లో ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు చేపట్టి వారికి అండగా ఉంటున్న రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి ఉచితంగా కంటి అద్దాలు ఆపరేషన్ నిర్వహించి వారి కుటుంబాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం వెలుగులు నింపుతుందని, పేద ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీపీ రచ్చా కల్పన లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ .. కంటి



వెలుగు కార్యక్రమాన్ని గ్రామప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ డీ.మల్లేశం, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ హేమంత్‌కుమార్, ఏఎన్ఎంలు సంధ్యారాణి, విజయ, కంటి వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలవరం

భూదాన్‌పోచంపల్లి ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ పేదలవరం అని పట్టణ ఉపాధ్యక్షులు కొండమడుగు రోషన్ అన్నారు. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భూదాన్‌పోచంపల్లి మున్సిపల్ ముక్తాపూర్‌కు చెందిన ఇటుముని వెంకటమ్మ మహేష్ రూ.60వేలు, బండారి వెంకటమ్మ యాదిరెడ్డి రూ.60వేలు, బల్లారి రాములు చెన్నయ్య రూ.48వేలు, శ్రీరామ్ చెన్నమ్మ ఎట్టయ్య రూ.9500 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ వార్డ్ కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్, మాజీ సర్పంచ్ దారెడ్డి మాల్లారెడ్డి, మాజీ సర్పంచ్ బాలచందర్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ సిద్దగోని రాజమల్లేష్ గౌడ్, చెన్నకేశవ స్వామి చైర్మన్ బండారి బండారి బుచ్చిరెడ్డి, మాజీ చెన్నకేశవ స్వామి చైర్మన్ నక్కల రాజిరెడ్డి,



గెంటెల మల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు కొండమడుగు మల్లయ్య, రుద్ర, భిక్షపతి, కొండమడుగు రామేశ్వర్, గుండ్ల రాజు, జక్కలి ఐలయ్య, మరాఠీ రమేష్, కొండమడుగు కృష్ణస్వామి, పోతగల నరసింహ, బద్దం చెన్నయ్య, ముద్దం బాలరాజ్ యాదవ్, చెన్నకేశవ స్వామి దేవస్థాన డైరెక్టర్లు దేవి, బాలయ్య, గోదాస్ పాండు, సన్నం మల్లేష్, బసవలింగేశ్వరి స్వామి డైరెక్టర్లు దోరగాండలన బాలకృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఇటికాల చిరంజీవి

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో ఇటీవల జిట్ట బాలకృష్ణ మృతిచెందిన విషయం తెలుసుకున్న తుంగతుర్తి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటికాల చిరంజీవి గురువారం ఆ కుటుం బాన్ని పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అంద జేసి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొంగాల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్నగౌడ్, గడ్డం లక్ష్మయ్య, ఎం.డీ.సమీర్, కందుకూరి మురళీ, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, అవిశెట్టి కిరన్, జంగా సైదులు, జంగా సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌పోరాట చరిత్రను పాఠ్యాంశంగా చేరాలి

మోత్కూరు, ప్రభాతవార్త :



బ్రిటిష్ కాలం నుండి పీడిత ప్రజల కోసం పోరాడిన భగత్‌సింగ్ జీవితచరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పానుగుల నవీన్ డిమాండ్ చేశారు. మోత్కూరు మండలం రాగిబావి గ్రామంలో గురువారం భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. దేశం కోసం ప్రాణాలు అర్పించిన భగత్‌సింగ్ లాంటి వీరుని చరిత్రను పాఠ్యాంశాలుగా చేర్చి విద్యార్థిని, విద్యార్థులకు మనోధైర్యాన్ని నింపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జక్కుల మల్లేషయాదవ్, గోపి, శివ, బాచికుమార్, అరవింద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్ర దుకాణాన్ని ప్రారంభించిన ఎంపీపీ

అడ్డగూడూరు ప్రభాతవార్త:



అడ్డగూడూరు మండల కేంద్రంలో మార్పడి మధురాం చౌదరి నూతన విజయలక్ష్మి వస్త్ర దుకాణాన్ని, జ్యువెలరీ దుకాణాన్ని అడ్డగూడూరు ఎంపీపీ దర్శనాల అంజయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన మండలంలో పలు వ్యాపారస్తులు మండల అభివృద్ధిలో భాగంగా ప్రజల అవసరాల నిమిత్తం దుకాణాల ఏర్పాటుతో మండల కేంద్రానికి వన్నె తెస్తుండడంపై ఆయన వ్యాపారులను స్వాగతించారు. ప్రజలకు అన్ని విధాల నాణ్యతతో కూడిన వస్తువులను అందించి ఆదరణ పొంది సహాయ సహకారాలు, లావాదేవీలు జరుపుకోవాలని కోరారు. శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు మండల ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయల భాస్కర్, పాక సింహాద్రి, దుర్గయ్య, విద్యాసాగర్, అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతరానికి భగత్‌సింగ్ జీవితం ఆదర్శం: ఏఐవైఎఫ్

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండలంలోని కంచనపల్లి గ్రామంలో అఖిల భారత యువజన ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ అడ్డగూడూరు మండల కార్యదర్శి బెల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ.. స్వాతంత్ర సమర పోరాటంలో తన ప్రాణాలను కూడా లెక్క చేయకుండా తెల్లదొరలను గడగడలాడించిన దేశలి మన భగత్‌సింగ్ అని అన్నారు. చిన్నతనంలోనే ఆంగ్లేయులను మట్టి కలిపించడం కోసం తుపాకులను భూమిలో నాటిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. చెరసాలలు, ఉరికొయ్యలు చిరునవ్వుతో ముద్దాడిన భగత్‌సింగ్ ధైర్య సాహసాలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లంల రవి, తరాల మహేష్, బెల్లి కార్తిక్, ఎ.బాలాజీ, చల్ల శివ, చెదె భాను, నారబోయిన ఉదయ్‌కుమార్, చీపిరి వికాస్, సమ్మెట నిఖిల్, తోగిటి శంకరాచారి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి

మోత్కూరు, ప్రభాతవార్త :



అఖిల భారత యువజన సమాఖ్య మోత్కూరు మండల కమిటీ ఆధ్వర్యంలో కేఆర్ భవన్‌లో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భగత్‌సింగ్ దేశం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా భావించి ఉరికంబానికి ఎక్కిన వీరుడని పలువురు వక్తలు కొనియాడారు. దేశాన్ని విముక్తి చేయడానికి 24 సంవత్సరాల వయస్సులోనే ధైర్యసాహసాలు ప్రదర్శించిన భగత్‌సింగ్ లాంటి వ్యక్తి జీవితచరిత్రను దేశానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళ శేఖర్‌రెడ్డి, అధ్యక్షుడు నార్మల్ ప్రదీప్, కోశాధికా ప్రశాంత్, సీపీఐ పట్టణ కార్యదర్శి ములకర మల్లేశం, ప్రజానాట్యమండలి కార్యదర్శి గొలుసుల యాదగిరి, సీనియర్ నాయకులు లక్ష్మినర్సయ్య, నాగయ్య, భిక్షమాచారి, యానాల దామోదర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసిన సైదులు

అడ్డగూడూరు ప్రభాతవార్త:

అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన కురిమిళ్ల మల్లయ్య అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న బాలెంల సైదులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామంలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తనకు తోచిన సహాయం అందించడం జరుగుతుందని, ప్రజలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరే వృత్తిలో లేదని బాలెంల సైదులు అన్నారు. వారితో పాటు మేకల యాదగిరి, ఎలిజాల కృష్ణయ్య, యాదగిరి, బోడ సామెల్, ఎలిజాల అశోక్, పద్మయ్య, సామెల్ స్వామిదాను, నీలం ఉమేష్, మేకల పవన్, నాగులపల్లి పాండు తదితరులు పాల్గొన్నారు.



# వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలోని రహదారిపై తుర్కపల్లి ఎస్ఐ రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాలకు సరియైన వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తున్న, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న అరెస్ట్ ప్రభుత్వ నియంతృత్వ పాలనకు నిదర్శనం

అడ్డగూడూరు ప్రభాతవార్త:



క్యూ న్యూస్ జర్నలిస్టు తీన్మార్ మల్లన్నపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసి నిర్భంధించడాన్ని వైయస్సార్ టిపి తుంగతుర్తి నియోజక వర్గ నాయకులు ఊడుగు మల్లేష్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఊడుగు మల్లేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసులతో అరెస్టు చేసి జర్నలిస్టుల గొంతు నొక్కాలని చూడడం సరైనది కాదని అన్నారు. ప్రస్తుత పరిణామాలపై ప్రజలకు సమాచారాన్ని అందించడం జర్నలిస్టు బాధ్యత అని అన్నారు. జర్నలిస్ట్ కుటుంబాలు భయబ్రాంతులకు గురి అయ్యేలా దాడులకు దిగడం సరైనది కాదని మండిపడ్డారు. అణచివేత విధానంతో అక్రమ కేసులను పెట్టి జర్నలిస్టు స్వేచ్ఛను కాలరాస్తుందని ఆరోపించారు. తీన్మార్ మల్లన్నపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయింపు చేయాలి

అడ్డగూడూరు ప్రభాతవార్త:



అడ్డగూడూరు మండల కేంద్రంలో స్వతంత్ర సమరయోధురాలు వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని అడ్డగూడూరు మండల రజక సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. నిజాం నిరంకుశ పాలనకు దొరల గడీలను బద్దలు కొట్టి వేల ఎకరాల భూమలను పంచిన ఘనత చాకలి/చిట్యాల ఐలమ్మ సొంతమని ఆమె చేసిన సేవలను కొనియాడారు. ప్రభుత్వం రజకులను గుర్తించి వృత్తిలో బట్టలు ఉతికేందుకు మోడల్ ధోబిగాట్లను, కమ్యూనిటీ భవనాన్ని నిర్మాణానికి కృషి చేయానలి ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు సకినాల రవి, ప్రధాన కార్యదర్శి పరిగెల సత్యనారాయణ, కార్యదర్శి సకినాల కనకయ్య, మధు, బాలరాజు, సుమన్, వెంకటయ్య, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## అరూర్‌లో యువజన కాంగ్రెస్, అఖిలపక్షం ధర్నా

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని అరూరు గ్రామం నుండి వేములకొండ వరకు నిర్మించిన రోడ్డు నిర్వహణలో వైఫల్యాల వల్ల రోజు రోజుకి రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు ప్రమాద బారిన పడుతున్నారని, మూల మలుపుల వద్ద తరచూ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని, ఆర్ అండ బి అధికారులు ఈ రోడ్డు సమస్యను గుర్తించి స్పీడ్ బ్రేకర్లను నిర్మించాలని అరూర్ గ్రామ ప్రజలు, అఖిలపక్షం ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బండారు నరసింహారెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బుర్ర నరసింహ, కసీర బోయిన లింగయ్య, పోలేపాక చిమ్మయ్య, వేముల ఎట్టయ్య, బిజెపి నాయకులు ఎలిమినేటి వెంకటేష్, ఆవుల బిక్షపతి, రాందాస్ యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ సుర్కంటి నాగిరెడ్డి, ఎలిమినేటి సంతోష్, మర్రి నాగరాజు, ఆవుల అంజయ్య, మైపాల్ రెడ్డి, సుక్క రామచంద్రు, కోయగూర మధు, కసిర బోయిన మహేష్, జినుకల మల్లేష్, చిలకమర్రి కనకాచారి, బైకానీ మల్లేష్, నరాల మహేష్, జినుకల మచ్చగిరి, మాటూరి సాయి, బండారు భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పలు విభాగాలలో జాతీయ పంచాయతీ పురస్కారాలను అందుకున్న ఆత్మకూరు గ్రామపంచాయతీ

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఏర్పాటు చేసిన జాతీయ పంచాయతీ పురస్కారం 2022-23 సంవత్సరానికి గాను వివిధ విభాగాలలో ఎంపిక చేసిన గ్రామ పంచాయతీలలో మౌళిక సదుపాయాలు కల్పన, నీటి సమృద్ధి, సామాజిక భద్రతల 3 విభాగాలలో మెరుగైన స్థానాలలో ఎంపికై అవార్డు అందుకోవడం జరిగింది. ఈ అవార్డును ఆత్మకూరు గ్రామ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, ఎంపిడిఓ యాదగిరి, ఎంపీఓ పద్మావతి చేతలు మీదుగా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న గ్రామసర్పంచ్ జన్నాయికోడే నగేష్ మాట్లాడుతూ.. అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని, దీనికి కృషి చేసిన గ్రామపంచాయతీ పాలకమండలి, అఖిలపక్ష నాయకులు, పంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో గ్రామపంచాయతీ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని అన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను అదుపులోకి తీసుకున్న స్థానిక పోలీసులు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంపై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సిట్ దర్యాప్తుకు హాజరు కావడంపై పోలీసులు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను అదుపులోకి తీసుకున్న సబ్ ఇన్స్పెక్టర్ మధు, పోలీసు సిబ్బంది. అదుపులోకి తీసుకోబడిన నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడే నగేష్, మండల కాంగ్రెస్ నాయకులు బాషబోయిన పాపయ్య, తిమ్మాపురం సర్పంచ్ కోమిరెళ్ళి రామ్‌రెడ్డి, సింగారం సర్పంచ్ జామ యాదయ్య, సర్వేపల్లి సర్పంచ్ సుంకిశాల ఎల్లయ్య, ఎంపీటీసీ మర్యాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వీరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ఆత్మకూరు(ఎం) మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మాజీ వార్డు వార్డు మెంబర్‌గా సేవలందించిన కొత్తపల్లి వీరయ్య(80) ఇటీవల మృతి చెందగా వారి కర్మ సందర్భంగా హాజరు అయిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య మృతి చెందిన వీరయ్య స్మారక స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించి పతాక ఆవిష్కరణ చేసి అనంతరం కుటుంబ సభ్యులను వారి స్వగృహంలో ఓదార్చి ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుంది అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ ఇవి మంగమ్మ శ్రీశైలం గౌడ్, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, స్థానిక సర్పంచ్ సుబ్బారు వెంకటేశ్వర్లు, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి.యూసుఫ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కట్టేకోల హన్మంతు, ఓబీసీ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏనూతల నగేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

తిరుమలగిరి 23 ప్రభాతవార్త



నియోజకవర్గంలోని మద్దిరాల, తుంగతుర్తి, జాజిరెడ్డిగూడెం, నాగారం, తిరుమలగిరి మండలాల వ్యవసాయ ఆర్టికల్చర్ శాఖ అధికారులతో తిరుమల గిరి మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల కురిసిన ఆకాల వర్షాల కారణంగా అధికంగా తుంగతుర్తి నియోజకవర్గంలోని తుంగతుర్తి, తిరుమల గిరి మండలాల్లో ప్రాథమిక అంచనా ప్రకారం 14429 ఎకరాల పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. ఆకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు సిఎం కెసిఆర్ ఎకరాకు 10 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం అందజేస్తామని ప్రకటించారని తెలిపారు. రైతులతో పాటు కౌలు రైతుల ను కూడా ఆదుకుంటామని చెప్పారు.వర్షాల కారణంగా నష్టం జరిగిన పంటలను గుర్తించి నష్టం జరిగిన ప్రతి ఒక్క రైతుకు సిఎం కెసిఆర్ అందించే నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆకాల వర్షాలతో నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దని పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఎ జగ్గునాయక్, ఆర్టికల్చర్ అధికారి స్రవంతి, ఏఓలు వెంకటేశ్వర్లు, బాలకృష్ణ. గణేష్, వికాస్ పాటిల్, మురళిబాబు, ఏఎఓలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం

తిరుమలగిరి 23 ప్రభాతవార్త



మున్సిపాల్టీ పరిధిలోని 10వ వార్డు ఈదులపర్రె తండాలో 2వ విడత కంటి వెలుగు శిబిరాన్ని కౌన్సిలర్ మొగుల్ల జితేందర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరంలో అంధత్వం ఉన్న వారు కంటి పరీక్షలు చేయించు కోవాలని చెప్పారు. 18 సంవత్సరాలు పైబడి అవసరం ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి మందులు, కళ్ల అద్దాలు అందిస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ వందన, సిహెచ్ఓ బిచ్చునాయక్, ప్రవళిక, సంధ్యరాణి, నర్సింహ్మారెడ్డి, పూర్ణ శేఖర్, సోమయ్య, విజయ, ధనమ్మ, యాకుబ్‌నాయక్, హరిసింగ్, శంకర్, ఆశా కార్యకర్తలు, అంగనివాడి టీచర్లు, ఆర్‌పిలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అదజేసిన వడ్డెపల్లి రవి

నాగారం 23 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని పసునూర్ గ్రామానికి చెందిన ఉప్పల పుల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం డాక్టర్ వడ్డెపల్లి రవి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు చిత్తలూరి వెంకటయ్య, మండల నాయకులు పంది శ్రీనివాస్, కమటం శ్రీనివాస్, మామిడి సోమయ్య, కుంభం వెంకన్న,లింగయ్య, ఉప్పల రవి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు ఎంపిక పట్ల అభినందనలు

నార్కట్‌పల్లి, మార్చి 23 ప్రభాతవార్త

జాతీయ పంచాయితీ అవార్డులను అందుకున్న గ్రామాల సర్పంచ్‌లను అభినందించి మొమెంటోలు అందజేశారు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. గురువారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ జాతీయ పంచాయితీ అవార్డులలో భాగంగా 2022-23 సంవత్సరమునకు గాను మండల స్థాయిలో థీమ్‌ల అవార్డులకు ఎంపికైన ఎల్లారెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత శంకర్‌ను ఆయన జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డితో కలిసి శాలువాలు మరియు మొమెంటోలతో సన్మానించి అభినందించారు. గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కష్టపడి పనిచేస్తే ఫలితాలు ఈ విధంగా వారి కృషికి గుర్తింపును తెస్తాయి అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి , ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, సంబంధిత పంచాయితీ రాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలి

నార్కట్‌పల్లి, మార్చి 23 ప్రభాతవార్త



ఈ నెల 25,31 తేదీలలో నార్కట్‌పల్లి మండలంలో జరిగే ఆత్మీయ సమ్మేళ నాలను విజయవంతం చేయాలని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గురువారం మండల కేంద్రం లోని జివిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు. మండలంలోని 15 గ్రామాల ఆత్మీయ సమ్మేళనం జువ్విగూడెంలో, 31వ తేదీన మండల కేంద్రంలోని శబరి గార్డెన్స్‌లో పద్నాలుగు గ్రామాలతో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిసత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూది రెడ్డి నరేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, బండ అమృతారెడ్డి, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఛలోఢిల్లీని విజయవంతం చేయాలి

నార్కట్‌పల్లి, మార్చి 23 ప్రభాతవార్త



దేశంలో బిసిలకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ వెంటనే బిసిలకు జనాభా ప్రాతిపదికనే రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బిసి సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 2,3, తేదీలలో నిర్వహించనున్న "ఛలో బిసి ఛలో ఢిల్లీ" విజయవంతం చేయాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదీరాందేవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శబరి గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కోట్ల బడ్జెట్‌లో కూడా బిసిలకు సరైన నిధులు కేటాయించలేదని, అదే విధంగా విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ తోనే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని, జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రిర్వేషన్ పెంచాలని , ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో కొండపర్తి రమేశ్ చారి, నరేష్ యాదవ్, విజయ్ రెడ్డి, సునీల్ రెడ్డి, ఫణిచందర్, భాస్కర్, సంతోష్ గౌడ్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, మార్చి 23 ప్రభాతవార్త



ఇటీవలి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఈ రోజు మృతి చెందిన గోపలాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి గాలి నర్సింహ్మా సతీమణి గాలి ప్రేమలత మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మండలంలోని ఎనుగుల దొర్రి గ్రామానికి చెందిన సముద్రాల లింగయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో ఆయన మతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం 20 వేల రూపాయలను అందజేశారు. ఆయన వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి , కల్లూరి యాదగిరి, కుమ్మరి శంకర్, పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ఉన్నారు.

# ఆర్థికంగా అభివృద్ధితో పాటు ప్రజాసేవ కూడా ముఖ్యమే..

నార్కట్‌పల్లి, మార్చి 23 ప్రభాతవార్త



గ్రామాలలో ఉన్న నేటి యువత మరియు మహిళలు అభివృద్ధి కొరకు ఉద్యోగాలే కాకుండా స్వయంఉపాధితో ఎదగాలని నకిరేకల్ మాజీ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. గురువారం మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో బెక్కంటి కళ్యాణి నూతనంగా ఏర్పాటు చేసిన ఉషశ్రీ మెడికల్ క్లినిక్‌ను ఆయన ప్రార ంభించి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం ఆర్థికంగా ఎదగడంతో పాటు నలుగురికి సేవ చేసే గుణం కూడా కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గాయం శ్యాం సుందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్, ఎడవెల్లి సర్పంచ్ సామ నరేందర్ రెడ్డి, చిన్నతుమ్మలగూడెం సర్పంచ్ దాసరి రాజు, మాజీ ఎంపిటిసి వెంకటాద్రి, వేముల నర్సింహ్మా, గాయం నరేందర్ రెడ్డి, గాయం శ్రీనివాస్ రెడ్డి, యాపాల యాదిరెడ్డి, చిర్రబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పలువురుని పరామర్శించిన వేముల

నార్కట్‌పల్లి, మార్చి 23 ప్రభాతవార్త



అనారోగ్యంతో మృతి చెందిన షాపెల్లి గ్రామం ఉడతల మంగమ్మ మృతదేహానికి మాజీ శాసన సభ్యులు వేముల వీరేశం పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలిపారు. అనారోగ్యంతో మృతి చెందిన ఎనుగులదొరి గ్రామానికి చెందిన సముద్రాల లింగయ్య మృతదేహానికిపూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలిపారు. ఇటీవలి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గోపలాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి గాలి నర్సింహ్మా సతీమణి గాలిప్రేమలత మృతి పట్ల సంతాపాన్ని తెలిపి ఆమె మృతదేహంపై పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు.

# గ్రామఅభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

నార్కట్‌పల్లి, మార్చి 23 ప్రభాతవార్త



చెర్వుగట్టు గ్రామ సర్పంచ్‌గా తమ గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆ గ్రామ సర్పంచ్ మల్ల బాలకృష్ణ అన్నారు. గురువారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయితీ అవార్డులు (ఎన్‌పిఏ) 2022-23 సంవత్సర మునకు మండల స్థాయిలో థీమ్‌ల అవార్డులకు ఎంపికైన చెర్వుగట్టు గ్రామ సర్పంచ్ మల్ల బాలకృష్ణను స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య , జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డితో కలిసి మోమెంటో అంద జేసి శాలువాలతో ఘనసన్మానం చేసిన అనంతరం ఆయన అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అనేక పథకాలను పూర్తిగా అమలు చేసి గ్రామానికి ఈ ఘనత సాధించగలిగామని అన్నారు.

# పంటల భీమాను అమలు చేయాలి

నార్కట్‌పల్లి, మార్చి 23 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో అతివృష్టి, అనావృష్టి, ప్రకృతి వైపరిత్యం సంభవించి నప్పుడు రైతులు నష్టపోతున్నందున వెంటనే పంటల భీమాను అమలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని, వడగళ్ళ వాన వల్ల నష్ట పోయిన రైతులందరికీ ఆర్థిక సహాయం అందజేయాలని అక్కెనపల్లి ఎపి సిఎస్ డైరెక్టర్ కొమ్ము యాదయ్య ఒక ప్రకటనలో కోరారు.

# భగత్‌సింగ్ గురుదేవ్ రాజ్ సుఖ్‌దేవుల 92వ వర్ధంతి

బీబీనగర్, మార్చి 23 ప్రభాతవార్త

బీబీనగర్ మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి గ్రామ చౌరస్తాలో సిపిఎం, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ మండల కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బండారు శ్రీరాములు, గాడి శ్రీనివాస్, మంద కిరణ్, బానోతు కుమార్, ఒవల్దాస్ లోకేష్, కుంచాల రాజు, స్వప్న, కవిత, సుహాసిని, స్వాతి, కళ్యాణి తదితరులున్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

నార్కట్‌పల్లి, మార్చి 23 ప్రభాతవార్త

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన జక్కంపూడి శివరాం కు ముఖ్యమంత్రి సహాయనిధి ను ఒడి లక్ష రూపాయల చెక్కులను గురువారం నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

## భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలి

*బీబీనగర్, మార్చి 23 (ప్రభాతవార్త)*



భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని సిపిఐ మండల కార్యదర్శి కాశిపాక దయాకర్ అన్నారు. సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 92వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, భగత్‌సింగ్ వర్ధంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కోరె సాయి, నాయకులు పొన్నాల మహేష్, పర్వత మల్లేశం, బస్వారెడ్డి, ఎల్లారెడ్డి తదితరులున్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 23 (ప్రభాతవార్త)*



భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలను నారాయణపురంలో సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి బచ్చనగోని గాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. వేడుకల్లో కలకొండ సంజీవ, పల్లె మల్లారెడ్డి, ఎర్రోళ్ల లింగయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ అంజయ్య, గాలయ్య, అంజయ్య, సత్తయ్య, చంద్రయ్య, మారయ్య, శ్రీరాములు, రాములు, రాజు తదితరులున్నారు. అదే విధంగా అల్లందేవి చెర్వులోని ప్రాథమిక పాఠశాలలో భగత్‌సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ సుర్వి యాదయ్యగౌడ్ ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్కు అందజేత

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 23 (ప్రభాతవార్త)*

పేద ప్రజల సంక్షేమమే బిఆర్ఎస్ లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నారాయణపురంకు చెందిన ఈసం విజయ్‌కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సిఫార్సుతో సిఎంఆర్ఎఫ్ నుంచి ఎల్ఓసి చెక్కు ద్వారా మంజూరు అయిన రూ.1 లక్ష చెక్కును గురువారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దోనూరి జైపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల కార్యదర్శి కత్తుల లక్ష్మయ్య తదితరులున్నారు.

## మతోన్మాదానికి వ్యతిరేక పోరాటమే భగత్‌సింగ్‌కు నిజమైన నివాళి

*చిట్యాల, మార్చి 23 (ప్రభాతవార్త)*



మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురులకు అర్పించే నిజమైన నివాళి అని ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె షరీఫ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల 92వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని పాలిస్తున్నది కార్పోరేట్ సంస్థలు, మతోన్మాద శక్తుల మైత్రి బంధంతో ఏర్పడిన కూటమి అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడేందుకు భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాడాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, వ్యకాస నకిరేకల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దుబ్బ విఘ్నేశ్వర్, మండల నాయకుడు రావుల శివకుమార్, ఎస్‌కె లతీఫ్, అన్వర్, బుస్సు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ కళలను పరిరక్షించుకోవాలి : డా॥కూరేళ్ల విఠలాచార్య

*చౌటుప్పల్, మార్చి 23 (ప్రభాతవార్త)*



అంతరించిపోతున్న గ్రామీణ కళలను పరిరక్షించుకునేందుకు గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి, కళాకారులు చేస్తున్న కృషి అభినందనీయమని దాశరథి అవార్డు గ్రహీత డా॥కూరేళ్ల విఠలాచార్య అన్నారు. చౌటుప్పల్‌లోని గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి అష్టమ వార్షికోత్సవ వేడుకలను బుధవారం రాత్రి స్థానిక దొరవారి ఇంటి ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ముందుకు భజన, చిన్నారులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శివలీలలు యక్షగాన ప్రదర్శన నిర్వహించారు. ఈ ఉత్సవాలను మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడుతూ అంతరించి పోతున్న కళలను, కళాకారులను గౌరవించే సదుద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కళ అనేది గ్రామీణ ప్రాంతాల్లోనే దాగి ఉందని, అసలైన గౌరవం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి కళాకారులకు దక్కాలన్నారు. మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మాట్లాడుతూ కళ శాశ్వతమైనదన్నారు. ఈ సమితి శాశ్వతంగా నిలిచే విధంగా నావంతు సహాయ సహకారాలను అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, సమితి అధ్యక్షులు పోలోజు శ్రీధర్‌బాబు, గౌరవ సలహాదారులు ఎరుకల మల్లేశంగౌడ్, చిక్కా నర్సింహా, వీసం చంద్రారెడ్డి, సుర్కంటి వెంకటరెడ్డి, దొడ్డి రాములు, సంస్థ ప్రతినిధులు పాశం రామరాజు, గ్యార కిష్టయ్య, బడుగు బాలరాజు, చిట్టిప్రోలు వెంకటేశం, చింతకింది అంజయ్య, యాట వెంకటేశం, ఎరుకల స్వామి తదితరులున్నారు.

## సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయండి

*బీబీనగర్, మార్చి 23 (ప్రభాతవార్త)*




బిజెపి మతోన్మాద కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజల సంక్షేమం, మత సామరస్యం, లౌకిక ప్రజా స్వామ్యం, సామాజిక న్యాయం కోసం రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన చైతన్య యాత్ర ఈ నెల 28న వస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బందారు శ్రీరాములు కోరారు. గురువారం జన చైతన్య యాత్ర పోస్టర్‌ను బ్రాహ్మణపల్లి చౌరస్తాలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహోజ్వల చరిత్ర కలిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భువనగిరి ప్రాంత ఉద్యమానికి వన్నెతెచ్చిన దుంపల మల్లారెడ్డి స్మారకార్థం భువనగిరి పట్టణంలో నిర్మించిన స్మారక భవనం, సిపిఎం జిల్లా కార్యాలయంను ఈ నెల 28న ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నర్సింహారెడి , బీబీనగర్ మండల కమిటీ చైతన్య పాదయాత్రకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సభకు సిపిఎం నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పొట్ట యాదమ్మ, సందెల రాజేష్, ఎల్లయ్య, బానోతు కీమా, లోగదాస్ పవన్ తదితరులున్నారు.

## లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో అన్నప్రసాద భవన నిర్మాణ పనులు ప్రారంభం

*బీబీనగర్, మార్చి 23 (ప్రభాతవార్త)*



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో హైద్రాబాద్ నివాసులు లింగ ఉషారాణి-లింగ శ్రీనివాస్‌రావుల దంపతులు సొంత ఖర్చులతో నూతన అన్న ప్రసాద భవన నిర్మాణ పనులను గురువారం దేవ బ్రాహ్మణులచే శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దాతలను గ్రామ ప్రజల పక్షాన ఆలయ కమిటీ చైర్మన్ రాచమల్ల లక్ష్మీ పద్మావతి శ్రీనివాస్‌లు ధన్యవాదాలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్యక్రంలో గ్రామ పురోహితులు యలమంచి రాజశేఖర్‌శర్మ, ఆలయ అర్చకులు సముద్రాల శ్రీనాధ చార్యులు, ధర్మకర్తలు బచ్చు అశోక్‌కుమార్, మాజీ ధర్మకర్త కసిరెడ్డి పెద్ది నారాయణరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు చింతల రఘుపతి, మడుపు రాకేష్, మాజీ ఎంపిటిసి జాన మల్లేశం , కట్టబాలమని, తమ్ముల ఇస్తారి, బూరుగుపల్లి రాజు, పొన్న లక్ష్మీనారాయణ, చెరుకు బాలరాజు, జంగ బుచ్చయ్య, గాయపాక భాస్కర్, మెరుగు లక్ష్మీనారాయణ, జంగ అశోక్ గ్రామస్తులు తదితరులున్నారు.

## గొంగిడి సారథ్యంలో అభివృద్ధిలో దూసుకుపోతున్న సహకార సంఘాలు

**-లాభాల బాటలో పయనిస్తున్న డీసీసీబి**

*గుండాల, (ప్రభాతవార్త) :*




ఉమ్మడి జిల్లా చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సారథ్యంలో గ్రామీణ ప్రాంతాలలోని సహకార సంఘాలు అభివృద్ధి వైపు దూసుకుపోతున్నాయి. అందుకు నిలువెత్తు నిదర్శనం ఉమ్మడి జిల్లాకే మారుమూల ప్రాంతమైన గుండాల సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కోట్లాది రూపాయలను పంట రుణాలను విరివిరిగా మంజూరు చేస్తూ వ్యవసాయ రైతాంగంచే శభాష్ అనిపించుకుంటున్నారు. గత రెండు దశాబ్దాల పై చిలుకు గుండాల సహకార కేంద్రం కేవలం రూ.6కోట్ల టర్నవర్‌తో కొనసాగుతుండగా డీసీసీబీ చైర్మన్ పదవీ బాధ్యతలు స్వీకరించిన అనతికాలంలోనే జిల్లా డీసీసీబీ పరిధిలో 107 సహకార సంఘాల్లో గుండాల సొసైటీని ఆదర్శ సొసైటీగా తీర్చిదిద్దేందుకు సుమారు రూ.7 కోట్ల రుణాలను పంట రుణాల కింద మంజూరు చేశారు. వాణిజ్య బ్యాంకులకు ధీటుగా మెరుగైన సేవలందించేందుకు జిల్లా చైర్మన్ విరివిరిగా పంట రుణాలు మంజూరు చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద కుటుంబాలకు చెందిన పేద విద్యార్థులను ఉన్నత చదువుల నిమిత్తం విదేశాలకు పంపించేందుకు లక్షలాది రూపాయలను మంజూరు చేశారు. తను చిన్నతనంలో విద్యాభ్యాసం చేయడానికి ఎదుర్కొన్న అనుభవాలను దృష్టిలో పెట్టుకుని గొంగిడి మహేందర్‌రెడ్డి ఇటు విద్యాభ్యాసం చేసే నిరుపేద విద్యార్థులకు చేయూత నివ్వడంతో పాటు అటు ఆర్థిక వనరులు లేక చితికిపోయిన అన్నదాతలకు ఆర్థిక పరిపుష్టి కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో కోట్లాది రూపాయలను జిల్లా పాలకవర్గ సభ్యుల సమన్వయంతో కేటాయిస్తున్నారు. నష్టాల బాటలో పయనించే డీసీసీబీని గడిచిన మూడేండ్లలో రూ.65 కోట్ల లాభాల వైపు పయనింపారు. తన పదవీ బాధ్యతలు స్వీకరించిన మూడేండ్ల కాలంలోనే జిల్లా మంత్రుల ఎంపీ, ఎమ్మెల్యేల సహకారంతో రూ.900ల కోట్ల నుండి రూ.2200 కోట్ల టర్నవర్ వరకు తీసుకుపోయారు. దీంతో వాణిజ్య బ్యాంకులు సైతం నేడు జిల్లా కో.ఆపరేటివ్ బ్యాంకు పోటీ పడే వాతావరణం కల్పించినట్లు అయ్యింది. గతంలో రుణాలు తీసుకుని తిరిగి చెల్లించలేని మొండి బకాయిలను సైతం తిరిగి రాబట్టేందుకు ప్రణాళిక బద్ధంగా జిల్లా బ్యాంకు అధికారులు, క్షేత్రస్థాయిలోని పీఏసీఎస్‌ల పాలక వర్గ సభ్యులు సిబ్బంది సహకారంతో రైతులను చైతన్యం చేస్తూ లాభాల వైపు పయనించేలా వనూళ్ళను పెంచారు. ఇదిలా ఉండగా గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ రైతాంగానికి మెరుగైన సేవలందించడంతో పాటు ఉన్నత చదువుల కోసం నిరుపేద కుటుంబాలకు చెందిన పేద విద్యార్థుల కోసం విరివిరిగా లక్షలాది రూపాయలను నిరంతరం పర్యవేక్షిస్తూ రుణాలు మంజూరు చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు చూరగొంటున్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలు ఆలయాలు

## ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

**మోతె, మార్చి 23, ప్రభాతవార్త:**

సంస్కృతిక, సాంప్రదాయాలకు నిలయాలు ఆలయాలని స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మోతె మండల కేంద్రంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ శంకుస్థాపన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నటువంటి సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలకు దానధర్మాలు చేయడం మహాభాగ్యం అన్నారు. సమాజంలో మానవ సంబందాలు నైతిక విలువలు ఆలయాల పరిరక్షణతోనే పెంపొందుతాయి అని, ఆద్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని,





దేవాలయ నిర్మాణ పనులు త్వరగతిన పూర్తి కావాలని, ఆయన ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణాలకు తన వంతు సహకారం ఎప్పుడు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు శీలం సైదులు, మాజీ ఎంపీపీ లింగారెడ్డి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, జాన్ పాషా, శంకర్, పల్సు మల్సూర్, దారమళ్ల వెంకన్న, సర్పంచ్ల ఫోరం అద్యక్షులు నరసింహారావు, సర్పంచ్ అలువేలు నారాయణరెడ్డి, ఎంపీటీసీ విద్యవతి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నకిరేకంటి మల్లయ్య, జిల్లెపల్లి ముత్తయ్య, వెంకటేశ్వర్లు, దేవుల మద్ది మధుసుదన్‌రెడ్డి, సంజీవరెడ్డి, నగేష్, గుల్ల శ్రీను, రమేష్, గంగులు, గాంధీ, కొండా వెంకన్న, వెంకటేశ్వర్లు, బి. వెంకన్న, దేవుల సుందర్, రాము, నవీన్, సాయి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులోని చెట్లు అముకున్న సర్పంచ్‌పై అధికారులకు ఫిర్యాదు

**ఆత్మకూర్ఎస్, మార్చి 23, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గట్టికల్ గ్రామంలో చెరువులో పెంచిన చెట్లను ఇలాంటి తీర్మానాలు లేకుండా సర్పంచ్ అమ్ముకున్నాడని వార్డు సభ్యులు జిల్లా పంచాయితీ అధికారికి గురువారం పిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన ఎర్ర కుంటలో ఎన్నో ఎళ్లుగా పెంచిన తుమ్మ వేప చెట్లతో పాటు అంగన్వాడీ పాఠశాల ఆవరణలో ఉన్న భారీ వేప చెట్టును గ్రామ సర్పంచ్ నూతనకల్ మండలంకు చెందిన వ్యాపారికి 30 వేల రూపాయలకు అమ్మగా వ్యాపారి భారీ చెట్లను నరికినట్లు పిర్యాదులో పేర్కొన్నారు. అదే విధంగా గ్రామ పంచాయితీకి వచ్చిన అభివృద్ధి నిధులు సర్పంచ్ గ్రామ వార్డు సభ్యులకు తెలియకుండా దుర్వినియోగం చేస్తున్నట్లు వార్డు సబ్యులు పిర్యాదులో తెలిపారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్న సర్పంచ్ పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పిర్యాదు చేసిన వారిలో



వార్డు సభ్యులు సంద్యాల సైదులు, మడ్డి మల్లేష్, సందీప్, కోటేస్, బయ్యు అరుణ, అనిత తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

## బీజేపీ రాష్ట ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్లు

**ఆత్మకూర్ఎస్, మార్చి 23, ప్రభాతవార్త:**

నీళ్ల నిధులు నియామకాల కోసం తెచ్చుకున్న తెలంగాణలో నిరుదోగ్యుల జీవితాలతో చెలగాడుతున్న ప్రభుత్వ తీరుపై బీజేపీ రాష్ట ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని పాతర్లపహాడ్ గ్రామంలో ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ క్యాంప్‌ను ప్రారంబించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతనూ మోసం చేసిన ఏ రాష్ట ప్రభుత్వం ఎక్కువ కాలం మనుగడ కొనసాగించినట్లు చరిత్రలో లేదని తెలిపారు. టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీలో ప్రభుత్వ అసమర్థత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ప్రభుత్వం చర్యలను గమనిస్తే అసలు కానిస్టేబుల్, ఎస్ఐ పరీక్షలు అయినా సక్రమంగా జరిగాయా లేదా అనే అనుమానం కలుగుతుందని తెలిపారు. ప్రతి నిరుద్యోగి ఉద్యోగం కోసం కుటుంబాన్ని వదిలి నెలల తరబడి హైదరాబాద్ శిక్షణ తీసుకొని, ఆర్థికంగా నష్టపోయి,



ఉద్యోగం కోసం పెళ్లి కూడా చేసుకోకుండా ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులను రాష్ట ప్రభుత్వం పరీక్షలను సమర్తవంతంగా నిర్వహించలేక పేపర్ లీకేజీ చేసి నిరుద్యోగులను తీవ్ర మనోవేదనకు గురిచేస్తుందని పరీక్ష రాసిన ప్రతి నిరుద్యోగికి ప్రభుత్వం లక్ష రూపాయలు చెల్లించాలన్నారు. అనంతరం నిరుద్యోగ యువత అందరూ పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అద్యక్షులు పందిరి రాంరెడ్డి, కర్నాటి కిషన్, మన్మదరెడ్డి, వీరేందర్, అస్లాం, కరుణాకర్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, హామీద్, సారయ్య, మాధవరెడ్డి, రామిరెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు

**ఆలేరు, మార్చి 23, ప్రభాతవార్త:**

ఆలేరు పట్టణ కేంద్రంలో 92వ, భగత్ సింగ్, రాజ్‌గురు, సుద్గేవ్, వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని, గురువారం ప్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పూల నాగయ్య, అధ్యక్షతన భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమామల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ ఆడపు బాలస్వామి, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు డాక్టర్ నాగరాజు, సాంస్కృతిక సారథి, మందుల విజయకిష్ణ, టీఆర్ఎస్ నాయకులు శివ మల్లు, రవిముధీరాజు, నాయకులు చిట్టిమల్లి సిద్దులు, భగత్‌యూత్ సభ్యులు వెంకటేష్, సిరిగిరి



నవీన్, సైదాపురం నరేష్, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బీఅర్ఎస్ పార్టీ ః ఎమ్మెల్యే

**హాలియా, ప్రభాతవార్త. మార్చి 23ః**



బీఅర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో గుర్రంపోడు మండలం, తానేధార్‌పల్లి గ్రామానికి చెందిన బొల్లు శేఖర్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో ప్రమాదశాత్తు మృతి చెందడం వల్ల పార్టీ సభ్యత్వం ఉండడంతో 2 లక్షల విలువల గల బీఅర్ఎస్ పార్టీ ఇన్సరెణ్స చెక్కును బాధితుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే నోము భగత్ అందజేశారు ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, వైస్ ఎంపీపీ వజ్జ ధనుంజయ్, మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**ఆత్మకూర్ఎస్, మార్చి 23, ప్రభాతవార్త:**



పోలీస్ స్టేషన్‌లో తనిఖీలలో భాగంగా ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ గురువారం తనిఖీ చేశారు. అందులో బాగంగా పోలీస్ స్టేషన్ నందు నిర్వహిస్తున్న స్టేషన్ రికార్డ్స్, కేసుల నమోదు స్థితిగతులు, గ్రామ రిజిస్టర్స్, సస్పెక్ట్ షీట్స్, స్టేషన్ బౌగోళిక స్థితిగతులు, కేసుల నమోదు, పోలీస్ స్టేషన్ నందు పంక్షనల్ వర్టికల్ అమలు మొదలు అంశాలను ఎస్పీ పరిశీలించడం జరిగింది. ముందుగా సిబ్బంది యొక్క కవాతును, సిబ్బంది యొక్క యూనిఫాం, కిట్టు సామాగ్రిని తనిఖీ చేయడం జరిగింది. అనంతరం సిబ్బంది యొక్క సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అపరిచుల గురించి సమాచారాన్ని సేకరించే విధంగా ప్రజలతో అనుసందానం కలిగి ఉండాలని కోరారు. ఎస్పీ వెంట సీఐ సోమ్ నారాయణ్‌సింగ్, స్పెషల్ బ్రాంగ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

# రాష్టంలో నియంతృత పాలన సాగుతోంది: ఏపూరి సోమన్న

**తుంగతుర్తి, మార్చి 23, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో కేసీఆర్ నియంతృత పాలనకొన సాగుతోందని ఇదేమని ప్రశ్నించిన వారిపై దాడులు అక్రమ కేసులు పెడుతున్నారని వైఎస్సార్టీపీ రాష్ట అధికార ప్రతినిధి, నియోజకవర్గ అద్యక్షులు డాక్టర్ ఏపూరి సోమన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన షహిద్ భగత్ సింగ్ 92వ వర్ధంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. స్వాతంత్ర పోరాటంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసి వీరమరణం పొందిన భగత్ సింగ్ రాజ్గురు, సుఖదేవ్‌ల పోరాట కథలు నేటి యువతరం తెలుసుకోవాలన్నారు. రాష్టంలో లిక్కర్ స్కాం, భూ మాఫియా, ఇసుక దందా, మైనింగ్ మాఫియా యద్దేచ్ఛంగా జరుగుతుందని అన్నారు. ఈ ప్రాంత టీఆర్ఎస్ నాయకులు ఇసుక దందాలో కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో స్థానికుడైన తనను ఆశీర్వదించి నియోజకవర్గ ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్టీపీ అధ్యక్షులు చింతకుంట్ల పరమేష్, ఎల్లయ్యగౌడ్, శంబయ్య, శ్రీనివాస్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల అంబేద్కర్ అశయాలను సాధించేందుకు కృషి చేయాలి



హాలియా, ప్రభాతవార్త. మార్చి 23:

దళితులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అశయాలను సాధించేందుకు కృషి చేయాలని దళిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోలే రవి అన్నారు. తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్న దళిత చతైన్య గ్రామీణ సభలను అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం గ్రామంలో గురువారం నియోజకవర్గ అధ్యక్షులు లింగాల ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసదర్భంగా మాట్లాడుతూ సమ సమాజ, సమానత్వము కొరకు, పాటుపడి కుల నిర్మూలన అంటారానితనం వాటిని నిర్మూలించడం కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారన్నారు. అంబేద్కర్ దళితులకే కాకుండా యావత్ బారతదేశానికి మార్గకదర్శిగా నిలబడి దేశానికి ఎంతో సేవ చేశారన్నారు. ప్రభుత్వాలు కూడా దళితులకు అందాల్సిన నిధులను అభివృద్ధికి ఉపయోగించాలనికోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోరేపాక మారయ్య, దుబ్బ కోటేష్, దుబ్బ రాములు, సత్తయ్య, ఏర్పుల కోటయ్య, దుబ్బ కోటయ్య, గురజాల పెదవెంకటయ్య, గురజాల చినవెంకటయ్య, గురజాల శ్రీను, దుబ్బ ప్రజా నర్సింహా, దుబ్బ అంకాలమ్మ, గురజాల వెంకటమ్మ, గురజాల అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల త్యాగం యువతకు స్ఫూర్తిదాయకం



హాలియా, ప్రభాతవార్త. మార్చి 23:

స్వాతంత్ర్యం సమరయోధులు, దేశ భక్తులు షహీద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల ప్రాణ త్యాం ఈనాటి యువతారానికి స్ఫూర్దిదాయకమని అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న అన్నారు. గురువారం పాఠశాలలో వారి 92వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యవాదుల బారి నుండి భారతదేశ స్వాతంత్ర్య కోసం ధర్మ సాహసాలతో అత్మబలిదానాలు చేసిన గొప్ప అదర్శమైన దేశ భక్తులు, భారతమాత ముద్దబిడ్డలు, వారని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అకురాతి అమృతయ్య, మందా సైదులురావుగౌతమ్, తుమ్మకొమ్మ రామకృష్ణ, వద్యా సునీత, గార్లపాటి శ్యామలాదేవి, తీగల మల్లీఖార్జున్, పగిడిమర్రి శ్రీనివాస్, కోరేపాక చంద్రకళ పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషి చేస్తాము

## జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్



పెద్దఅడిశర్లపల్లి,మార్చి23,ప్రభాతవార్త:

భగత్‌సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ (అఖిల్ భారతి విద్యార్ధి ఫెడరేష్) జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్,కంభంపాటి శంకర్ అన్నారు,గురవారం నాడు ఆయన వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులతో కలిసి ఆయన చిత్ర పటాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్‌సింగ్,సుఖదేవ్ రాజ్ గురు అమరులై దేశాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేశారన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశభక్తి ముసుగులో నాటాకాలు ఆడుతూ ప్రజలను మభ్య పెడుతుందని ఆరోపించారు.కావున దేశంలోని ప్రజందరు భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకొని లౌకికంగా ఉండాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏపల్లి మండల అద్యక్షులు,కార్యదర్శులు భూషరాజు రాము,దున్న రవి,మనోహర్,మహేష్,రాజు,సుమేష్.అశ్వని,అనిత,రేణుక,మౌనిక,వెన్నెల,సరస్వతి,నరేష్,శ్రీకాంత్,వంశీ,రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు పోషణ విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలి



హుజూర్‌నగర్ మార్చి 23 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలంలోని సీతారాంపురం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషన్ పక్వాడ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజూర్‌నగర్ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ అద్దంకి సైదేశ్వరరావు హాజరై గర్భిణీ స్త్రీలకు, తల్లులకు న్యూట్రిషన్ కిట్లు అందించారు. అనంతరం జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ దేశంలో గర్భిణీ స్త్రీలు, తల్లులు, పిల్లలలో వచ్చే రక్తహీనత, మరుగుజ్జుతనం, తక్కువ బరువుతో పుట్టడం వంటి పోషకాహార లోపాలను నివారించుట, వారికి సంపూర్ణ ఆరోగ్యాభివృద్ధికి పోషకాహార పరిజ్ఞానం పట్ల అవగాహన కల్పించడం కోసం పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. పిల్లలకు మునగాకు, తోటకూర, బచ్చలికూర వంటి ఆకుకూరలు, పప్పుదినుసులు, మిల్లెట్స్, గుడ్లు వంటి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడం వలన పిల్లలలో మంచి శారీరక పెరుగుదల ఉంటుందన్నారు. మహిళల ఆరోగ్యరక్షణ కోసం కెసిఆర్ ప్రభుత్వం న్యూట్రిషన్ కిట్స్, ఆరోగ్యమహిళ, అమ్మఒడి వంటి పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రమాదేవి, ఆశవర్కర్ అనిత, అంగన్‌వాడీ ఆయా సరోజన, వార్డు సభ్యులు భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ త్యాగం మరువలేనిది



హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 23 ప్రభాతవార్త

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన విప్లవయోధుడు భగత్‌సింగ్ త్యాగం మరువలేనిదని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. గురువారం భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవపంథాలో స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరి కంబాన్ని చిరునవ్వుతో ఆహ్వానించిన యోధుడు భగత్‌సింగ్ అన్నారు. భగత్‌సింగ్ త్యాగపోరాటం నేటి యవతకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, నాయకులు యల్లావుల రమేష్, జక్కుల రమేష్, గుండెబోయిన వెంకన్న, పాలకూరినాగార్జున, చక్రాల నాగరాజు, బంటు శ్రీను, జక్కుల రమణ పాల్గొన్నారు.

# చింతల అచ్చయ్యకు నివాళులు

అర్వపల్లి, మార్చి 23,



జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మండల రిపోర్టర్ చింతల సురేష్ తండ్రి చింతల అచ్చయ్య అనారోగ్యంతో గురువారం మృతిచెందారు. ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్ అచ్చయ్య మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చింతల సైదులు, చింతల నరేష్, గీస రాజు, గోనెల నరేష్, వీరుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభూతాకల్పనలు మానుకోవాలి: ఎంపీపీ నెమ్మాది బిక్షం



పెన్‌పహాడ్, మార్చి 23, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వంపై ప్రతిపక్ష నాయకులు చేస్తున్న అభూతకల్పనలు మానుకోవాలని ఎంపీపీ నెమ్మాది బిక్షం అన్నారు. గురువారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 సంవత్సరాలు ఉద్యమించిన ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించి ప్రజలకు చెప్పినవే కాకుండా చెప్పని సంక్షేమ పథకాలలెన్నో ప్రజలకు అందించారని తెలిపారు. అన్ని గ్రామాలకు మిషన్ బగీరథ ద్వారా మంచి నీరు అందించమని తెలిపారు. అన్ని గ్రామాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించి ఏప్రిల్ మొదటి వారంలో మంత్రి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు త్బెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్, పీఏసీయస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, నాయకులు పొందిల నాగార్జున, మామిడి అంజయ్య, దంతాల వెంకటేశ్వర్లు, గుర్రం అమృతరెడ్డి, కట్ల నాగార్జున, మామిడి పరందాములు, మామిడి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల అభివృద్ధి:

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి

పెన్‌పహాడ్, మార్చి 23, ప్రభాతవార్త:



కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేదల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా, పనిచేస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం హాత్ షే హాత్ జోడో మహాపాదయాత్రలో భాగంగా మండలంలోని పెన్‌పహాడ్, మాచారం, మహారాజుల కాలనీ, అనిరెడ్డిగూడెం గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి మాట్లాడారు. తొమ్మిదేళ్లుగా రాష్ట్రాన్ని పరిపాలిస్తూ అవినీతికి పాల్పడుతూ అన్ని విధాలుగా దోచుకుంటున్న కేసీఆర్ కుటుంబానికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. స్థానికుడైన తనను రాబోయే ఎన్నికల్లో గెలిపిస్తే అవినీతికి చోటు లేకుండా న్యాయం చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అఖండ మేజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గద్దల నాగరాజు, కొండేటి పవన్, ముదిరెడ్డి, ఎల్లారెడ్డి, షఫీ ఉల్లా, నామ ప్రవీణ్, షేక్ షరుక్, కుందూరు వెంకట్‌రెడ్డి, జానయ్య, దేవయ్య, సురేందర్‌రెడ్డి, మామిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి చిరు ధాన్యాలను పరిచయం చేసిన ఘనత మనదే

## దిర్శించర్లలో ఘనంగా పోషణ పక్షోత్సవం

*నేరేడుచర్లటౌన్ మార్చి 23 ప్రభాతవార్త*

ప్రపంచ దేశాలకు చిరుధాన్యాలను పరిచయం చేసిన ఘనత మన దేశానికి దక్కుతుందని దిర్శించర్ల సర్పంచ్ మాగంటి మాధవి, జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధులు అన్నారు. గురువారం దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోషణ పక్షోత్సవం కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళి సంపూర్ణ ఆరోగ్యానికి చిరుధాన్యాలు అత్యంత ఆవశ్యకమన్నారు. 2023 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందని, ఆధునిక జీవనశైలిలో చిరుధాన్యాలతోసంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని అన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, బాలికలు పోషకాలలోపం లేకుండా చిరుధాన్యాలు, అని రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్డు నిత్యాహారంలో తీసుకోవాలని కోరారు. చిరుధాన్యాలతో నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల



ప్రధానోపాధ్యా యులు కట్టా మాధవి, గ్రామ కార్యదర్శులు రమాదేవి, నరసింహారావు, ఏఎన్ఎం జానమ్మ, అంగన్‌వాడీ టీచర్ జాన్ ఎలిజబెత్, టి.వెంకటరమణ, వి.చంద్రకళ, ఉపాధ్యాయులు శ్రీదేవి, వి.శ్రీనివాసరావు, జె.శ్రీనివాస్, ఎ.అశోక్ కుమార్, ఎం.యాదగిరి, ఎస్‌కె.సబియా, బి.వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్‌కు నివాళులర్పించిన నిరుపేదల సంఘం

*నేరేడుచర్లటౌన్ మార్చి 23 ప్రభాతవార్త*

స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణ త్యాగాలు చేసిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి వేడుకలను గురువారం నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. నేరేడుచర్ల పట్టణంలోని సర్వేనెంబర్లు 243, 244, 250, 253, 358, 479 ప్రభుత్వ భూముల్లో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూస్థానిక ప్రధాన కూడలి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి 25వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా దేశ స్వతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసి చిన్న వయసులోనే ఉరికొయ్యను ముద్దాడిన మహనీయులు భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల చిత్రపటాలకు రిలే నిరాహార దీక్ష శిబిరంలోనే పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నిరుపేదల



సంఘం ప్రతినిధులు వాస పల్లయ్య, వాసా కరుణాకర్, సయ్యద్‌హుస్సేన్, చందు, సత్తమ్మ, లక్ష్మమ్మ, తేజ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆస్తిహక్కును కల్పించిన టిడిపి

*గరిడేపల్లి మార్చి 23 ప్రభాతవార్త*

తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తిలో కుమారులతోపాటు కూతుర్లకు కూడా సమాన హక్కును కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని గరిడేపల్లి మండల టిడిపి కన్వీనర్ కీసరి నాగయ్యముదిరాజ్ అన్నారు. గురువారం మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ అభివృద్ధికోసం, సాధికారత కోసం టిడిపి పాలనలోనే కృషి జరిగిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ గతంలోచేసిన అభివృద్ధి పనులతో కూడిన కరపత్రాలను పంపిణీ చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. టిడిపి ఎల్లప్పుడు ప్రజల పక్షంగానే ఉంటుందని, పేదరికంలేని సమాజం కోసం పాటుపడుతుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి,మైనార్టీల, అణగారిన వర్గాల సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. కాసాని జ్ఞానేశ్వర్



నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో పూర్వ వైభవాన్ని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌కె.రంజాన్, మద్రి రాములు, గోవాడ వెంకటేశ్వర్లు, పందిరి భద్రమ్మ, గోపమ్మ, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెరటికోళ్ల పెంపుతో జీవనోపాధి 'నారం జాయింట్ డైరెక్టర్ డా.జి.వెంకటేశ్వర్లు'

*గరిడేపల్లి మార్చి 23 ప్రభాతవార్త*

షెడ్యూల్ కులాలకు చెందిన నిరుపేద మహిళలు పెరటి కోళ్ల పెంపకం ద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించవచ్చని నారం జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని గడ్డిపల్లి కెవికెలో నారం వారి ఆర్థిక సహాయంతో గురువారం ఏర్పాటు చేసిన రెండురోజుల శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భూమిలేని మహిళ రైతులు ఈ పెరటికోళ్లను పెంచుకోవడం ద్వారా కుటుంబానికి మంచి పోషకాహారం లబించడమే గాక గుడ్ల, మాంసం ఉత్పత్తి ద్వారా ఆర్థికంగా పెరగవచ్చునని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అతిథిగాపాల్గొన్న డా.ఎం.బాలకృష్ణన్ మాట్లాడుతు నారం సంస్థ మహిళలకు ఉపాధి కల్పించడానికి కెవికె సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవికె ఇంఛార్జ్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ బి.లవకుమార్, గృహవిజ్ఞాన శాస్త్రవేత్త ఎన్.సుగంధి, పశు వైద్యాధికారులు కిరణ్‌కుమార్, జయసుధతోపాటు



కెవికె శాస్త్రవేత్తలు సిహెచ్.నరేష్, డా.పి.మాధురి, ఆదర్శ,నరేష్, వివిధ గ్రామాలకు చెందిన 50మంది మహిళ రైతులు పాల్గొన్నారు.

## బాధితురాలికి ఆర్థిక సాయం

*జప్తివీరప్పగూడెం(మిర్యాలగూడ రూరల్, మార్చి 23 ప్రభాతవార్త*

అనారోగ్యానికి గురైన భైరోజు సుజాతమ్మకు వైద్య ఖర్చుల కోసం మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం ఎంపిటిసి వంకాయలపాటి రత్నకుమారిచలపతిరావు ఆధ్వర్యంలో గురువారం రూ.11వేల నగదు అందజేశారు ప్రజాప్రతినిదిగా గ్రామ పెద్దల సహాయంతో సేకరించిన నగదను అకిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో బాధితురాలికి అందజేశారు. గ్రామస్తుల సాయం పట్ల సుజాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో పేలపోలు సైదయ్య, మానం శ్రీనివాస్‌రావు, పేలపోలు శ్రీనివాస్, నారాయణరావు, నాగల్‌మీరా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయినాధుని పల్లకీసేవ ఉత్సవం

*మేళ్ళచెరువు మార్చి 23 ప్రభాతవార్త*

స్థానిక శ్రీసాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీసేవ ఉత్సవం, హారతులు, అభిషేకములు, భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

*త్రిపురారం, మ్యా 23 ప్రభాతవార్త*

రాబోయే ఎన్నికల్లో పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చేందుకు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, కెటిఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ యంత్రాంగాన్ని ఎన్నికలకు సమాయత్తం చేసేందుకు నిర్వహిస్తున్న పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా శుక్రవారం ఉదయం 10గంటలకు స్థానిక ఫంక్షన్‌హాల్‌లో త్రిపురారం క్లస్టర్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్, ఫామోజు వెంకటాచారిలు తెలిపారు. స్థానికంగా వారు మాట్లాడుతూ పార్టీ ప్రజాప్రతినిధులు, గ్రామశాఖల అధ్యక్ష,కార్యదర్శులతో పాటు అనుబంధ సంఘాల బాధ్యులు హాజరుకావాలన్నారు. ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ ఇంచార్జ్ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే నోముల భగత్, జడ్‌పిచైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్ తదితరులు హాజరై దిశా, నిర్దేశ్యత చేయనున్నట్లు తెలిపారు.

## చిరు ధాన్యాల వినియోగంతోనే సంపూర్ణ ఆరోగ్యం

*త్రిపురారం, మ్యా 23 ప్రభాతవార్త*



ప్రస్తుతం మానవాళి మనుగడకు ప్రమాదకరంగా మారిన ఆహార ఉత్పత్తులపై రసాయనిక ఎరువుల వినియోగంతో ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటిని అధిగమించేందుకు సేంద్రియ ఉత్పత్తులైన పండ్లు కూరగాయలు, చిరుధాన్యాల వినియోగంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని సర్పంచ్ అవిరెండ్ల వీరయ్య అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని అంజనపల్లి, హర్షతండాల్లో నిర్వహించిన పోషణ్ పక్షోత్సవం సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఫరీదాబేగం, నాగమణిలు మాట్లాడుతూ సంపూర్ణమైన ఆరోగ్యం సాధించేందుకు పోషక విలువలతో కూడిన బలవర్ధకమైన చిరుధాన్యాలు, పెరటి సాగు, సేంద్రియ వ్యవసాయంలో లభించే ఆహార పదార్థలను వినియోగించుకోవాలన్నారు. దీంతో చిన్నారులతో ఎదుగుదల, గర్భిణీ, బాలింతలకు సమతుల ఆహారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మమత, ప్రమీల, హారిక తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వంచాటుకున్నరవీనాకరుణాకర్‌రెడ్డి



*వేములపల్లి, మార్చి 23 ప్రభాతవార్త*

అడగనిదే అమ్మఅయిన అన్నం పెట్టని ఈ రోజుల్లో అడకముందే అపద సమయంలో అండగా నిలిచి అవసరమైన సహాయం అందించి ఆత్మీయుతను పంచడంలో తమకు తామే సాటి అని రుజువు చేస్తున్నారు. వేములపల్లి మాజీ ఎంపిపి నామిరెడ్డి రవీనా మొల్కపట్నం గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి దంపతలు గురువారం అదే గ్రామానికి చెందిన కిరిత్తశేషులు బొమ్మగాని స్రవంతి వివాహం సందర్భంగా నవధువును ఆశీర్వదించారు. అనంతరం గ్రామకళ్యాణలక్ష్మి కానుకగా రూ.24వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పందుల జానకిరాములు, కానుగు రాములు, బారీ లింగయ్య, బ్రహ్మాచారి, శ్రీనివాస్‌రెడ్డి , సైదులు, రమణయ్య, బీమయ్య, జానకిరాములు, సైదులు, రమేష్, కోడి సైదులు, అంజి, నరేందర్, సైదమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి

*గరిడేపల్లి మార్చి 23 (ప్రభాతవార్త*

మండలంలోని గరిడేపల్లి, గడ్డిపల్లి గ్రామాలలో గురువారం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 92వ వర్ధంతినిఘనంగా నిర్వహించారు. గరిడేపల్లిలో ప్రగతిశీల యువజన సంఘం, పిడిఎస్‌యు గడ్డిపల్లిలో ఛత్రపతి శివాజీసేన సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల చిత్రపటాలకు పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా యువజన నాయకులు మాట్లాడుతూ అమరుల జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని, అతి చిన్నవయసులో దేశం కోసం ప్రాణాలర్పించిన వీరులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి చందర్‌రావు, ధరావత్ రవి, పివైఎల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, భూక్య మురళి, నరేష్, రాధాకృష్ణ,



మహేష్, సురేష్, భిక్షంతోపాటు గడ్డిపల్లిలో శివాజీ సేవా సమితి నాయకులు కొలిపాక జగదీష్, చలిగంటి మనోజ్, కృష్ణ, గణేష్,అనిల్, వాసు, సుబ్బు, సాయిదీపక్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ఏర్పాట్లపై చైర్మన్ భార్గవ్ ప్రత్యేక సమీక్షా

*మిర్యాలగూడ (క్రైం,మార్చి 23 (ప్రభాతవార్త*



రంజాన్ నెల సందర్భంగా ముస్లింలకు కల్పించాల్సిన వసతులు, సౌకర్యాల పై గురువారం మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. చైర్మన్ చాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణంలోని పలువురు ముస్లిం వార్డు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు. రంజాన్ ఉపవాస దీక్షల వేళలకు అనుగుణంగా పట్టణంలో విద్యుత్ , వాటర్ సరఫరా చేపట్టాలన్నారు. అదే విధంగా ఈద్గాలు, మసీద్‌ల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), కౌన్సిలర్లు ఇలియాస్‌ఖాన్, జావిద్, జానీ, సలీమ్‌తో పాటు ఖాదర్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం చైతన్యయాత్రను జయప్రదం చేయాలి

*గరిడేపల్లి మార్చి 23 (ప్రభాతవార్త*

ఈనెల 25, 26 తేదీలలో నిర్వహించే చైతన్య యాత్రలను జయ ప్రదం చేయాలని మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ కోరారు. గరిడేపల్లిలోని ఎం.ఎస్.భవన్‌లో గురువారం దోసపాటి భిక్షం అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం సిపిఎం సమరశంఖం పూరించిందని అన్నారు. తరతరాలుగా పోరాడి సాధించుకున్న రిజర్వేషన్లను నీరుగార్చే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మడం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బిసిలు రిజర్వేషన్లు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బిసి జనగణన చేయమంటే కుంటి సాకులతో పాలకులు తప్పించుకుంటున్నారని ఆరోపించారు. విద్య, వైద్యరంగాలనుకార్పోరేట్ శక్తులకు కట్టబెట్టడం ద్వారా



సామాజిక తరగతులకు అందని ద్రాక్షగా మిగిలిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యామగాని వెంకటేశ్వర్లు, మీసాల మట్టయ్య, పఠాన్ మహబూబ్ అలీ, సారెడ్డి సైదిరెడ్డి, కొత్త లక్ష్మయ్య, మచ్చ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

*మిర్యాలగూడ , మార్చి 23 (ప్రభాతవార్త*




దేశ స్వాతంత్ర్యం సమగ్రత కోసం పోరాడి అమరుడైన భగత్‌సింగ్ స్ఫూర్తిని యువత కొనసాగించాలని, గురువారం భగత్‌సింగ్ 92వ వర్ధంతిని పురస్కరించుకొని వామపక్ష పార్టీలు ప్రజాయువజన విద్యార్థి సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రతినిధులు మాట్లాడుతూ 23ఏళ్ల వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరికొయ్యను ముద్దాడిన దేశ భక్తుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకొని అన్యాయంపై పోరాడాలని,జయంతి వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తూ యువతకు వారి గొప్పదనాన్ని తెలియపరాచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయూ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ఏఐకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, కిరణ్, జిల్లా కార్యదర్శి సైదమ్మ, గోపి విశాలాంధ్ర, సందీప్, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, పాపయ్య, సాయిచరణ్, కావ్య, ఉమ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఆదాని, అంబానీలకు ఊడిగం చేస్తున్న మోడీ 'ఐఎఫ్‌టియు'

*గరిడేపల్లి మార్చి 23 (ప్రభాతవార్త*

కేంద్రంలో మోడీ ప్రభుత్వం దేశ సహజ సంపదలను, వనరులను కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ దారాదత్తం చేస్తుందని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ విమర్శించారు. గురువారం గరిడేపల్లిలో ఐఎఫ్‌టియు సూర్యపేటజిల్లా 5వ మహాసభలను ప్రారంభించిన సందర్భంగా ఆయన పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలోమోడీ ఏనిమిదేళ్ల పాలనలో ప్రజలపై భారాన్ని మోపాడని తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తూ ప్రజా సంక్షేమ పథకాలను, సబ్సిడీలను ఒకొక్కటిగా ఎత్తివేస్తున్నారని తెలిపారు. దేశంలో పెట్రోల్, డిజీల్, గ్యాస్, నిత్యా వసర సరుకుల ధరలను పెంచుతూప్రజల జీవితాలను అస్తవ్యస్థం చేస్తున్నారని విమర్శించారు. 44 కార్మిక చట్టాల ను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను నిరాకరిస్తున్నారని తెలిపారు. కార్మికుల కనీస వేతనాలు దేశంలో క్రమ క్రమంగా కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, నూతన బానిస వ్యవస్థకు మోడీ ప్రభుత్వం మరింతగా పెంచి పోషిస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశభక్తి ముసుగులో ప్రజలను విచ్ఛిన్నం చేస్తూ బుద్ధి విశ్వా సాలను ప్రజలపై రుద్దుగా చీకటి యుగంలోకి ప్రజలను నెట్టివేస్తున్నారని ఆయన ఆవేదనవ వ్యక్తం చేశారు. అసం ఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టియు ఉద్యమాన్ని సూర్యపేట జిల్లాలో




విస్తరింపజేసేందుకు ఈ మహాసభల స్ఫూర్తితో ప్రతి సభ్యుడు పని చేయాలని పిలుపునిచ్చారు. మొదట మండలకేంద్రమైన గరిడేపల్లిలో కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. ఏఐకెఎం ఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవిడ్‌కుమార్ స్వాగత ఉపన్యాసం చేయగా ఐఎఫ్‌టియుజిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్ అరుణ పతాకాన్ని ఎగురవేశారు. సభప్రారంభానికి ముందు అమర వీరులకు నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ కార్య క్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మయ్య,అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, వివిధ సంఘాల నాయకులు నర్సింహారావు, దేశోజు మధు, కామళ్ల శ్రీను, లింగయ్య, సైదులు, సుందరయ్య, సుందర్‌రావు, మేకల కనకారావు, రాజు, రాములమ్మ, సైదమ్మ, అలివేలు, వెంకటనర్సమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ సాధించిన వెంకట్‌రెడ్డి

*మిర్యాలగూడ (క్రైం, మార్చి 23 (ప్రభాతవార్త*



ఎబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న తూడి వెంకట్‌రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ సాధించినటు గురువారం తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అచార్యులు జి.అరుణజ్యోతి అధ్వర్యంలో రూరల్ డవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్, విత్ స్పెషల్ రిఫరెన్స్ టూ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ఇందిరాక్రాంతిపథకం అనే అంశంపై తాను చేసిన పరిశోధనకు డాక్టరేట్ అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టరేట్ సాధనలో తన జీవిత లక్ష్యమని, ఆ దిశగా ప్రోత్సహించిన ప్రొఫెసర్ అరుణజ్యోతి, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌శాఖాధ్యక్షులు ప్రొఫెసర్ బాలబ్రాహ్మాచారి, ప్రొఫెసర్ బి.అమరేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.నర్సయ్య, ఎఓ సులేమాన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలి

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య,

*మాడుగులపల్లి, మార్చి 23 (ప్రభాతవార్త*

ఈనెల 25న మండలంలోని అగా మోత్కూర్ గ్రామంలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ మండల ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాబయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ మోసిన్ అలీ, వేములపల్లి పిఏసిఎస్ ఛైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్‌లతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేయడం కోసం మండలంలోని అగామోత్కూర్ గ్రామంలోని మహబూబ్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో మాడుగులపల్లి మండలంలోని 13గ్రామ పంచాయితీలకు చెందిన పార్టీ శ్రేణులు తరలి రావాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేసేందుకు నిర్వహించే ఆత్మీయ



సమ్మేళన సభకు మండలంలోని ప్రతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆత్మీయ సమ్మేళనం సభకు ముఖ్య అతిథిగా మిర్యాలగూడ ఎంఎల్ఎ నల్లమోతు భాస్కర్ రావు పాల్గొననున్నారని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనం సభకు మండలంలోని బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు, ప్రతి గ్రామం నుంచి 200 మందికి తగ్గకుండా కార్యకర్తలు తరలివచ్చి ఆత్మీయ సమ్మేళనం సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## హాస్టల్ వార్డెన్‌లు స్థానికంగా ఉండాలి

దేవరకొండ,23మార్చి, ప్రభాతవార్త: నియోజకవర్గంలో వార్డెన్‌లు స్థానికంగా ఉండాలని బిసి విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి కుంభం నరేష్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలో నిర్వహించిన బిసి విద్యార్థి సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బిసి,ఎస్సీ, ఎస్టీ హాస్టల్ వార్డెన్‌లు స్థానికంగా లేకపోవడంతో విద్యార్థులకు రాత్రివేళల్లో ఏదైన సమస్య వచ్చినా పట్టించుకునే వారు లేరని,భయబ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. వార్డెన్లు హాస్టల్‌కు అప్పుడప్పుడు వచ్చి పోతున్నారని స్థానికంగా ఉండటం లేదని , అదేవిదంగా విద్యార్థులకు నాసిరకమైన భోజనాన్ని అందిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలు పట్టించుకోవడంలేదని అన్నారు.



వార్డెన్‌లు స్థానికంగా ఉండాలని,విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో బూతరాజు అనిల్, సురేష్ కుమార్, నాగార్జున, ఆంజనేయులు, భాను , తదితరులు పాల్గొన్నారు.

## పర్వతాలు మృతి బాధాకరం

దేవరకొండ,23మార్చి, ప్రభాతవార్త:



దేవరకొండ మండల పరిధిలో గల గొట్టిముక్కల గ్రామానికి చెందిన గంజి పర్వతాలు మృతి బాధాకరం అని టిపిసిసి మెంబర్ కేతావత్ బిల్యానాయక్ అన్నారు. గురువారం పర్వతాలు నివాసానికి వెళ్లి అతని పార్థీవదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ కడారి అయ్యన్న, రామకృష్ణ చారి, భద్య నాయక్, వీరయ్య గౌడ్, మోతీరాం, జైపాల్ నాయక్ , తదితరులు ఉన్నారు.

# మత సామరస్యంతో పండుగలు జరుపుకోవాలి

దేవరకొండ,23మార్చి, ప్రభాతవార్త: ప్రజలు మతాలకతీతంగా సామరస్యంతో ,శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలని ఆర్‌డివో గోపిరాం , డిఎస్పీ నాగేశ్వర్‌రావు కోరారు. గురువారం దేవరకొండ పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపాలిటీకి సంబందించిన ముస్లీం, హిందూ మత పెద్దలతో ఏర్పాటు చేసిన శాంతి కమిటి సమావేశంలో వారు మాట్లాడుతూ మరో 2రోజుల్లో రంజాన్ మాసం ప్రారంభమవుతున్నదని, అదేవిదంగా ఈ నెల చివరలో శ్రీరామనవమి, హనుమాన్ జయంతి పండుగలు ఉన్నందున పట్టణ ప్రజలు శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలని అన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరూ శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకుని, పోలీస్‌వారికి సహకరించాలని అన్నారు. ప్రజలందరూ ఐకమత్యం , సోదర భావంతో కలిసిమెలిసి పండులు నిర్వహించుకోవాలని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా శాంతియుతంగా నిర్వహించుకోవాలని అన్నారు. ప్రజల్లో విద్వేషాలు సృష్టించేవారి పట్ల చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. మత పెద్దలు మాట్లాడుతూ పండుగల సందర్భంగా దేవరకొండ మున్సిపాలిటీలోని వార్డులలోమంచినీరు, రోడ్లమరమ్మత్తులు, పారిశుధ్యం,




తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలోమున్సిపల్ చైర్మన్ ఆల్లంపల్లి నరసింహ, వైస్ చైర్మన్ రహత్ అలీ, సిఐ శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ వెంకటయ్య, మత పెద్దలు నీల రవికుమార్, నక్క వెంకటేష్, వనం జగదీశ్వర్, ఇలియాస్, పటేల్, కౌన్సిలర్లు ఇలియాస్ ,చెన్నయ్య, గాజుల మురళి, రైయిస్, మల్లీశ్వరి, హిందూ, ముస్లీం మత పెద్దలు ,తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ కుటుంబానికి భరోసా చెక్కు అందజేత

కొండమల్లేపల్లి,23మార్చి, ప్రభాతవార్త:



గత కొద్ది నెలల క్రితం మృతి చెందిన కొండమల్లేపల్లి ఫోటోఅండ్ వీడియో గ్రాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ సీనియర్ ఫోటోగ్రాఫర్ సంపెంగల సురేందర్ కుటుంబానికి 1లక్ష 45వేల రూపాలయల ఫోటోగ్రఫీ భరోసా చెక్కును గురువారం రాష్ట్ర గౌరవ సలహాదారు పున్న రామకృష్ణ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రి ఎలియాజర్‌లు అసోసియేషన్ సభ్యులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలోనల్లగొండ జిల్లా అధ్యక్షులు శ్రీరాం నారాయణ, కోశాధికారి సంజీవ, సహాయ కార్యదర్శి పున్న విజయేందర్, నల్లగొండ పట్టణ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, కొండమల్లేపల్లి అధ్యక్షులు గంధం సురేష్, ప్రధాన కార్యదర్శి చిరంబాబు, కోశాధికారి బొడిగ శంకర్‌గౌడ్, దేవరకొండ అధ్యక్షులు బాస్కర్, ప్రధాన కార్యదర్శి సలీం, ఉపాధ్యక్షులు కానుగుల ఆంజనేయులు, శ్రీసాయిల్యాబ్ ఆర్.సతీష్, ఎం.మహేష్, జి.నవకాంత్, ఎం.జానీ వై.కేశవరెడ్డి పాల్గొన్నారు.

## పాఠశాలల్లో గ్రంథాయాలను సమర్థవంతంగా నిర్వహించాలి

నల్లగొండ టౌన్, మార్చి 23 ప్రభాతవార్త పాఠశాలల్లో గ్రంథాలయాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి అన్నారు. స్థానిక డైట్ కళాశాలలో గురువారం గ్ర ంథాలయాల నిర్వహణ, పఠన వ్యూహాలను ప్రాథమిక పాఠశాలలో అమలు చేయుటకు గాను ఆయా పాఠశాలల నుండి ఒక ఉపాధ్యాయుడికి గురువారం శిక్షణ కల్పించారు. జిల్లాలో మొదటి దశలో 152 పాఠశాలలను గుర్తించినట్లు తెలిపారు. ఆ పాఠశాలలకు అవసరమైన పుస్తకాలు రూమ్ టు రీడ్ స్వచ్ఛంధ సంస్థ నుండి 120 పుస్తకాలు, ఏడు పోస్టర్లు, 12 పెద్ద పుస్తకాలను అందే విధంగా నేషనల్ బుక్ ట్రస్టు నుండి 120 పుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి పాఠశాలలకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వీటితో పాటు అల్మారాలు, కార్పెట్లు, ఫర్నిచర్‌ను అందిసు_న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి రమావత్ రాంచందర్, రాష్ట్ర స్థాయి విషయ నిపుణులు శేషు, సైదిరెడ్డి, బాలాజి పాల్గొన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి

కనగల్, మార్చి 23 ప్రభాతవార్త మండల కేం ద్రంలో గురువారం జనయేత్రి ఫౌండేషన్ ఆధ ర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ 92వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనయేత్రి ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కంబాల శివలీల భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భగత్‌సింగ్ తన 23 స ంవత ్సరాల వయస్సులో దేశం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా వదిలేశారన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల ఆశయసాధనకు నేటి యువతరం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కడారి వంశీ, హేమలత, పద్మ, లక్ష్మి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## యువత భగత్‌సింగ్ ఆశయాలను సాధించాలి

మర్రిగూడ, మార్చి 23 ప్రభాతవార్త మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో భగత్‌సింగ్ 92వ వర్ధంతి ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్‌ల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. బూడిద సురేష్, నాయకులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన నిర్వహించిన పాత్ర ఎనలేనిదన్నారు. ఆయన బలిదానం నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు. భగత్‌సింగ్ పోరాటాలు ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊరిపక్క వెంకటయ్య, ఇస్కిళ్ల మహేందర్, గిరి స్వామి, ప్రశాంత్, మైలారపు గిరీష్, రామలింగాచారి, కృపచారి తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

కొండమల్లేపల్లి,23మార్చి, ప్రభాతవార్త:



మత సామరస్యంతో శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని కొండమల్లేపల్లి సిఐ శ్రీనివాస్, ఎస్ఐ వీరబాబు అన్నారు.రానున్న పండుగలు రంజాన్,శ్రీరామనవమి, హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా హిందూ , ముస్లీం, బిజెపి నాయకులతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి పరిరక్షణ భద్రతలో భాగంగా హిందూ ముస్లీంలు కలిసిమెలిసి పండుగలు నిర్వహించుకోవాలని కోరారు. ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా తమ సాంప్రదాయాల ప్రకారం పండుగలు జరుపుకోవాలని అన్నారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ,ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ప్రతి పౌరుడు బాధ్యతగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బొడిగ సాంబశివ గౌడ్, కుంభం యాదగిరి గౌడ్, నజీర్ మౌలానా, సలాం,షుకూర్, పాక నగేష్, రఘు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలి

కనగల్, మార్చి 23 ప్రభాతవార్త ఈ నెల 27న నల్లగొండలో జరిగే జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు.. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 17న వరంగల్‌లో బయలుదేరిన జన చైతన్య యాత్ర ఖమ్మం జిల్లాలో పర్యటిస్తూ 27న నల్లగొండకు చేరుకుంటుందన్నారు. ఈ సభను ప్రజలు, కార్మికులు, ప్రజాతంత్రవాదులు, ప్రజాసంఘాలు కలిసి జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కందుల సైదులు, కానుగు లింగస్వామి, ఎండి అక్రమ్, శివలీల తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలి

మర్రిగూడ, మార్చి 23 ప్రభాతవార్త ప్రతి ఒక్కరు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ యశోద అన్నారు. గురువారం మండల పరిధిలోని తమ్మడపల్లిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో మనం తినే బియ్యం, కూరగాయలు, పండ్లు, పాలు, ఆకుకూరలు మొత్తం కూడా పురుగు మందులు మోతాదుకు మించి వాడడంతో విషతుల్యం అవుతున్నాయన్నారు. అవి పూర్తిగా మానవాళి ఆరోగ్యానికి చేటు చేస్తున్నాయన్నారు. పూర్వకాలంలో పెద్దలు తిన్నటువంటి చిరుధాన్యాలను ఆహారంలో ప్రతి రోజు తీసుకోవడం ద్వారా రోగనిరోధకశక్తి పెరిగి దీర్ఘకాలిక వ్యాధులకు దూరంగా ఉండడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రాజాపేటలో కాంగ్రెస్ నాయకులు ముందస్తు అరెస్ట్

రాజాపేట ప్రభాతవార్త:



టిఎస్‌పీఎస్‌సి అనే అంశంపై గురువారం సీట్ ఆఫీస్ వెళ్లకుండా ముందస్తుగా కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి రాజాపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ మాట్లాడుతూ.. కేసీఆర్, కేటీఆర్, కవిత కలిసి అన్ని స్కాములు చేస్తూ పోలీసుల ద్వారా తమను అక్రమంగా అరెస్టులు చేపిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, నాయకులు మేడిశెట్టి సురేష్, రామిరెడ్డి మోహన్‌రెడ్డి, టౌన్ ఇన్చార్జి అధ్యక్షులు ఐరెని నవీన్‌కుమార్, గణేష్ తదతరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో పోషణ పక్వాడ కార్యక్రమం


రాజాపేట ప్రభాతవార్త:



పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా రాజాపేట మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలు కలిసి గురువారం భర్తల చేత వంట చేయించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన తల్లులతో రక్తహీనత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల టీచర్ సంధ్య, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం ఉమా, తల్లులు, అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, పార్వతి, భారతి, చంద్రకల తదితరులు పాల్గొన్నారు. రాజాపేటతోపాటు మండలంలోని చల్లూరు, బేగంపేట, నమిల, మొల్లగూడెం, కాషాగూడెం గ్రామాల్లో కూడా కార్యక్రమం నిర్వహించారు.

## ఏప్రిల్ 27 నుంచి జాలలో కోట మైసమ్మ ఉత్సవాలు

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని జాల గ్రామంలో వచ్చే నెల 27 నుంచి 30 వరకు కోట మైసమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామసర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, ఉప సర్పంచ్ గంధమల్ల నరసింహులు తెలిపారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పండుగ నిర్వహించే తేదీలను ఖరారు చేశారు. ఏప్రిల్ 27న పెద్దమ్మ తల్లికి బోనాలతో మైసమ్మ ఉత్సవాలు ప్రారంభమవుతాయని, 28న పోచమ్మ దుర్గమ్మకు బోనాలు, 29న మైసమ్మకు బోనాలు, 30న కోట మైసమ్మ పండుగ. పండుగ అనంతరం వనభోజనాలకు తరలి వెళ్ళనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## శివాలయంలో కొనసాగుతున్న వసంత నవరాత్రోత్సవాలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయం వివాలయంలో గురువారం శ్రీ సీతారామచంద్ర స్వామివారి వసంత నవరాత్రి ఉత్సవాలు రెండో రోజు కూడా అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయంగా నిర్వహించారు. ఉదయం ఆలయ సిద్ధాంతి, ప్రధాన అర్చకులు నిత్య ఆరాధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో గీత, చైర్మన్ నరసింహమూర్తి, డిఈఓ దోర్భల భాస్కర శర్మ ఇతర అధికారులు, ఉద్యోగులు ఉన్నారు. సాయంత్రం యాగమంటపంలో నిత్య ఆరాధనలు జరిగాయి.

# ఆయుష్మాన్ భారత్ పతకంలో అర్హులను చేరాలి

### సంకినేని వెంకటేశ్వరరావు

పెన్‌పహాడ్, మార్చి 23, ప్రభాతవార్త:



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకంలో అర్హులైన వారందరు తమ పేర్లు నమో చేయించుకోవాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు కోరారు. గురువారం మండల కేంద్రంతో పాటు, మొరసకుంట తండాలో ఆయుష్మాన్ భారత్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా ఐదు లక్షల బీమా పొందాలంటే కుటుంబంలో సభ్యులందరూ ఆన్లైన్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు పోకల రాములు, మండల ఇంచార్జి పోకల వెంకటేశ్వర్లు, నాయకులు సలిగంటి వీరేందర్, మన్మదరెడ్డి, కర్నాటి కిషన్, చెన్ను రమణారెడ్డి, రాపర్తి వెంకన్న, మీసాల శ్రీరాం, అరే ప్రభాకర్, చామకూరి వెంకటేష్, వీరు నాయక్, సైదా నాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పనులను పరిశీలించిన హైవే డీఈ దరావత్ బాలునాయక్

అర్వపల్లి, మార్చి 23, ప్రభాతవార్త:



అర్వపల్లిలో 365 బి హైవే వెంట నిర్మించిన వర్షపు నీటి కాలువలలో పూడిక మట్టి, వ్యర్థాలు తొలగించే పనులను గురువారం హైవే డీఈ ధరావత్ బాలు నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇళ్ల ముందు ఉన్న వర్షపు నీటి కాలువలలో మట్టి, ఇతర వ్యర్థాలు వేయవద్దని సూచించారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు. అర్వపల్లి లోని పోలీస్ స్టేషన్ రోడ్డులో కాలువలు శుభ్రం చేయించి, సెంట్రల్ లైట్లు వెలిగేలా చూస్తామన్నారు. ఆయన వెంట ఏఈ ప్రియదర్శిని ఉన్నారు.

## యాదగిరీషుని సేవలో దేవాదాయ శాఖ అదనపు కమిషనర్

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారిని గురువారం తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ అదనపు కమిషనర్, ట్రిబ్యునల్ మెంబర్ ఈ.శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ప్రధానాలయంలో అష్టోత్తర పూజలను నిర్వహించారు. అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ ఏఈఓ రామ్మోహన్ అభిషేక లడ్డూ ప్రసాదం అందించారు. ఆలయ అధికారులు సురేందర్‌రెడ్డి, రాజన్‌బాబు, రఘు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం గ్రామ వాసికి డాక్టరేట్

తుంగతుర్తి, మార్చి 23, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన మెంతబోయిన సైదులును ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్‌ను అధికారులు శుక్రవారం ప్రకటించారు. డాక్టర్ దశరథుల సర్సయ్య పర్యవేక్షణలో నల్గొండ జిల్లా నవలా సాహిత్యం ఒక పరిశీలన అనే అంశంపై చేసిన పరిశోధన గాను ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. 2008 సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నుండి తెలుగు సాహిత్యంలో పీజీ పూర్తి చేశారు. ఆనందంగా ఉందని సైదులు తెలిపారు. పేదరికం నుండి ఉన్నత చదువులు చదివి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్న సందర్భంగా తల్లిదండ్రులు మెంతబోయిన స్రవంతి, మెంతబోయిన సింహాద్రి, జటంగి రామ్మూర్తి, ఉప్పుల లింగయ్య, వెంకన్న, పూసపల్లి సైదులు, తుంగతుర్తి మండల వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, వర్దెల్లి మహేష్, అభినందనలు తెలియజేశారు.

## ఉత్తమ గ్రామపంచాయితీ లింగాల

పెన్‌పహాడ్, మార్చి 23, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ గ్రామ పంచాయితీ అవార్డుల్లో మండల పరిధిలోని లింగాల గ్రామానికి ఉత్తమ గ్రామ పంచాయితీ అవార్డు దక్కింది కాగా గురువారం ఈ సందర్భంగా సూర్యాపేట మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జిల్లా కలెక్టర్ వెంకట్‌రావు చేతుల మీదుగా అవార్డును సర్పంచ్ మామిడి వెంకన్న అందుకున్నారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా ఎంపిక చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి దన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా సర్పంచ్ వెంకన్నకు కూడా పలువురు అధికారులు బందుమిత్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాదిబిక్షం, మండల పార్టీ అద్యక్షులు దొంగరి యుగేందర్, పీయేసియస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, కోఆపషన్ సభ్యులు షేక్ రఫీ, పంచాయితీ కార్యదర్శి దరావత్ రమేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పీఎం దిశను సద్వినియోగం చేసుకోవాలి

పెన్‌పహాడ్, మార్చి 23, ప్రభాతవార్త:



కేంద్ర ప్రబుత్వం ఉచితంగా అందించే ప్రధానమంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కామన్ సర్వీస్ సెంటర్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ చరణ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామపంచాయితీలో శిక్షణ కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. గత కొన్ని రోజులుగా మండలంలో ప్రతి గ్రామంలో మండల మారుమూల ప్రాంతాల ప్రజలకు కంప్యూటర్, ఇంటర్నెట్ ద్వారా మొబైల్ వాడకంపై అవగాహన కల్పిస్తూ కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఉచితంగా అందించే ఈ అవకాశాన్ని యువకులు మొబైల్ వాడే ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి శోభారాణి, చిన్న సీతారాం, తండా సర్పంచ్ బానోత్ లక్ష్మణ్ నాయక్, శిక్షణ నిర్వాహకులు సీఎస్‌సీ వీఎల్ఈ తాడూరి లింగయ్య, తొడసు మదు, పంచాయితీ సెక్రెటరీ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## అనురాగ్‌లో డేటా ఎనలిటిక్స్ విత్ పైథాన్‌పై వర్క్‌షాప్

అనంతగిరి, మార్చి 23 (ప్రభాతవార్త)

స్థానిక అనురాగ్ ఇ ంజనీరింగ్ కళాశాలలో గురువారం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో డేటా ఎనలిటిక్స్ విత్ పైథాన్ అను అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా ఆర్ టెక్నో సొల్యూషన్స్ హైదరాబాద్‌కు చెందిన కళ్యాణ్ శ్రీవాస్తవ్ దీపక్ షట్టర్ ప్రసంగించారు. డేటా ఎనలిటిక్స్ విత్ పైథాన్ అనే అంశంపై తృతీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, బిటెక్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పైథాన్ ప్రోగ్రాం లాంగ్వేజ్‌పై పట్టు ఉన్న నిపుణులకు సాఫ్ట్‌వేర్ పరిశ్రమలో అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను నేటి అవసరాలకు అనుగుణంగా పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి జి. శ్రీనివాసరావు, అధ్యాపకులు మురుగేషన్, వీఆర్ నాగపవన్, అనూష తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ అంకెపాక రాజు

వేములపల్లి, మార్చి 23 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అంకెపాక రాజు అన్నారు. గురువారం వేములపల్లి మండలం సల్కునూరు గ్రామ పంచాయితీ ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రతి ఒక్కరూ కంటి వెలుగు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కంటి సమస్య ఉంటే ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయడంతోపాటు అవసరమైన మందులు, కళ్ళజోళ్ళు అంద జేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి గడ్డం రాము లమ్మ, వెంకన్న యాదవ్, వైద్య అధికారులు డాక్టర్ సత్యనారాయణ, సూపర్‌వైజర్ రాణి, హెచ్‌డబ్ల్యుసి వీణ, ఆప్షమాలజిస్టు కత్తుల జానయ్య, వివోఎ అంకెపాక రాణి, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## దామెరలో దివీస్ సహకారంతో ప్రహరిగోడ నిర్మాణం

చౌటుప్పల్, మార్చి 23 (ప్రభాతవార్త)



జు(గ్రామాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ విద్యా రంగాన్ని మరింత అభివృద్ధి చేయడం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని సర్పంచు నారెడ్డి అండాలు సాయిరెడ్డి అన్నారు. దివీస్ యాజమాన్యం సహకారంతో రూ.7.32లక్షలతో గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రహరిగోడ నిర్మాణ పనులను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా దివీస్ యాజమాన్యం గ్రామాభివృద్ధికి కేటాయించిన నిధుల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ నిమ్మల మమత శేఖర్, వార్డు సభ్యులు మాదిరెడ్డి శేఖర్‌రెడ్డి, సోమనబోయిన మల్లేశం, ఎస్‌ఎంసి చైర్మన్ నిమ్మల శేఖర్, పాఠశాల హెచ్‌ఎం ఉపేందర్‌జీ, బిఆర్‌ఎస్ యూత్ అధ్యక్షులు నారెడ్డి అభినందన్‌రెడ్డి, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

## బిఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

వేములపల్లి, మార్చి 23 (ప్రభాతవార్త)



కాంగ్రెస్, బిజెపి నాయకులు ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబంపై అసత్య ఆరోపణలను మానుకోవాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కట్టా మల్లేష్‌గౌడ్ అన్నారు. గురువారం వేముల పల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గౌరు శ్రీను అధ్యక్షతన నిర్వహించిన బిఆర్ఎస్ గ్రామశాఖ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎంఎల్ఎ నల్లమోతు భాస్కర్‌రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 26న స్థానిక ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ మండల ఆత్మీయ సమ్మేళనంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామగ్రామాన గడపగడపకు తీసుకొని వెళ్లి విస్తృత ప్రచారం చేయాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడంతో పాటు నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పరుగులు పెట్టిస్తున్న అభివృద్ధి ప్రధాత నల్ల మోతు భాస్కర్‌రావును ముచ్చటగా మూడోసారి ఎంఎల్ఎగా గెలిపించుకోవాలన్నారు. తెలంగాణ లో జరుగుతున్న అభివృద్ధిని సంక్షేమాన్ని చూసి జీర్ణించుకోలేక కాంగ్రెస్ బిజెపి నాయకులు ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని దేశంలోనే ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథఖాలు రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తూ బీడు భూములను సాగుభూముల్లోకి తీసుకొచ్చిన ఘనత కెసిఆర్‌కే దక్కు తుందన్నారు. పార్టీలో పాత కొత్త అని తేడా లేకుండా గులాబీ జెండా పట్టుకొని అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈకార్య క్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇరుగు వెంకటయ్య, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, రాజగోపాల్ రావు, నక్క నాగరాజు, పెదవంగ సైదులు, మజ్జిగ వెంకటరెడ్డి, నక్కా శేఖర్, కట్టా వెంకటయ్య, రేగూరి రాము నగేష్, సందీప్, నజీర్, వేణు, యుగంధర్, శ్రీను, ప్రసాద్, రాంబాబు, రాజ్‌కుమార్, వెంకటరెడ్డి, సీతారాంరెడ్డి, సునీల్, అంజిరెడ్డి, మహేష్, సైదులు, కొండల్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్నా రవీనా కరుణాకర్‌రెడ్డి

### గ్రామ కళ్యాణలక్ష్మీ కానుకగా రూ.25వేల ఆర్థిక సహాయం

వేములపల్లి, మార్చి 23 (ప్రభాతవార్త)



అడగనిదే అమ్మ అయిన అన్నం పెట్టని ఈరోజుల్లో అడగకముందే ఆపద సమయంలో అండగా నిలిచి అవసరమైన సహాయం అందించి ఆత్మీయతను పంచడంలో తమకు తామే సాటి అని రుజువు చేస్తున్నారు వేములపల్లి మాజీ ఎంపిపి నామిరెడ్డి రవీనా. మొల్కపట్నం గ్రామానికి చెందిన గ్రామ పంచాయితీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి దంపతులు గురువారం మొల్కపట్నం గ్రామానికి చెందిన కీర్తిశేషులు బొమ్మగాని సైదులు సైదమ్మల ఆశీర్వదించారు. అనంతరం గ్రామ కళ్యాణ లక్ష్మీ కానుకగా రూ.25వేలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. బొమ్మగాని సైదులు సైదమ్మలు గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. మృతుని కుటుంబానికి రూ.25వేలు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వీరి ప్రథమ కుమార్తె బొమ్మగాని శిరీష వివాహం సందర్భంగా రూ.75వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వీరితోపాటు గ్రామంలో జరిగే ఆడబిడ్డల వివాహం సందర్భంగా నవవధువు కుటుంబ ఆర్థిక పరిస్థితిని బట్టి రూ. 6,500కు తగ్గకుండా ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. ఇప్పటివరకు గ్రామ పంచాయితీ పరిధిలోని 30మంది ఆడపడుచులకు నామిరెడ్డి రవీనా కరుణాకర్ రెడ్డి గ్రామ కళ్యాణలక్ష్మీ కానుక కింద ఆర్థిక సహాయంతో పాటు పట్టుచీరను అందజేశారు. అంతేకాదు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఎందరికో ఆర్థిక సహాయం అందజేస్తున్న నామిరెడ్డి రవీణ కరుణాకర్ దంంపతుల సామాజిక సేవా దృక్పధాన్ని గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ పందుల జానకి రాములు, కానుగు రాములు భారీ లింగయ్య, చింతోజు బ్రహ్మాచారి, శ్రీనివాసరెడ్డి, పందుల సైదులు, రమణయ్య, భీమయ్య, జానకి రాములు, పోలబోయిన సైదులు, రాచూరి పెద్దసైదులు, కన్నెబోయిన రమేష్, యాదగిరి, కోడి సైదులు, భారీ నాగరాజు, కప్పల అంజి, నరేందర్, సైదమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకాపర్తి చెరువులో లభ్యమైన దెయ్యం చేపలు

చిట్యాల రూరల్, మార్చి 23 (ప్రభాతవార్త)





చెరువులు, వాగులు, వంకలు, కుంటల్లో వివిధ రకాల చేపలు దొరకడం సహజమే కానీ చేప పిల్లలను ఎదగనివ్వకుండా తినేసే వందలాది దెయ్యం చేపలు(డెవిల్ ఫిష్) వలకు చిక్కిన ఘటన ఇది. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని జాతీయ రహదారి 65 పక్కన గల పెద్ద చెరువులో గురువారం మత్స్యకారులు చేపలు పట్టడానికి వెళ్లారు. వలలను చెరువులో వేయగా వలలకు చేపలు కుప్పలు కుప్పలుగా చిక్కడంతో సంతోషం వ్యక్తం చేస్తూ బయటకు తీసి ఒడ్డున వేసి చూడగా వింత ఆకారంలో ఉన్న ఈ చేపలను చూసి ఒక్కసారిగా అవాక్కయ్యారు. కొన్నింటిని నిప్పు పెట్టారు. కృష్ణా, గోదావరి నదుల్లో మాత్రమే అరుదుగా కనిపించే దెయ్యం చేపలు ఇప్పుడు మూసీ నది పరివాహక ప్రాంతంలోని చెరువుల్లో కూడా దర్శనమిస్తుండడంతో మత్స్యకార్మికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం ఉచితంగా నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేసింది. వీటిని గ్రామ శివారులోని జాతీయ రహదారి 65కు ఆనుకుని ఉన్న పెద్ద చెరువులో చేప పిల్లలను పోశారు. అయితే ఈ చేప పిల్లలు పెరగకుండా అలాగే ఉండిపోయాయి. పిల్లాయిపల్లి కాలువ నీటి ద్వారా దెయ్యం చేపలు వచ్చి చెరువులోని ఇతర చేపలను బ్రతకనీయకుండా చేశాయని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. కొన్నేళ్లుగా చేపలు పడుతున్నాము కానీ ఇలాంటి చేపలు ఎక్కడా చూడలేదన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్నప్పటికీ గతేడాది నుండి ఈ చెరువులో దెయ్యం చేపలు వచ్చి చేరుతున్నాయని దీంతో చెరువులోని మిగతా చేపలు రవ్వ, బొచ్చలు, బురదమట్టలు, కొర్ర మీను వంటి వాటిని తింటుండడంతో చేపలు రావాల్సిన పరిమాణంలో రాకపోవడంతో తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా వింత చేపలు ఎలా వచ్చాయో అంతుపట్టడం లేదని మత్స్యకారులు వాపో తున్నారు. కొద్ది నెలల క్రితం పిల్లాయిపల్లి కాలువ ద్వారా నీరు రావడంతో చెరువు నిండి అలుగు పోయడంతో సంబరపడ్డారు. ఇకనైనా మా జీవితాలు బాగుపడతాయని అనుకున్నారు. కానీ ఇలా దెయ్యం చేపలు రూపంలో నష్టాన్ని మిగుల్చుతుందని అనుకోలేదన్నారు. ఇప్పటికే చేపలకు రూ. 2 లక్షలకు పైగా ఖర్చు చేసినట్లు తెలిపారు. కానీ దెయ్యం చేపల వలన తీవ్ర నష్టం వాటిల్లిందని ఆందోళన చెందుతున్నారు. ఈ వృత్తిపై ఆధారపడిన సుమారు 100 మత్స్యకారుల కుటుంబాలు జీవిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం తమను ఆదుకోవాలని మత్స్యకార్మిక కుటుంబాలు కోరుతున్నాయి. ఈ కార్యక్రమంలో మత్స్యకార్మిక సహకార సంఘం అధ్యక్షుడు బుంగపట్ల తిమ్మయ్య, ఉపాధ్యక్షులు గుండెబోయిన మహేష్, మాజీ అధ్యక్షుడు మోర సత్తెయ్య, దేశగాని మల్లయ్య, కార్మికులు నూతి కిష్టయ్య, మోర నరేష్, యాదగిరి, చంద్రం, అశోక్, గోపాలస్వామి, లింగస్వామి, మల్లేష్‌లతో పాటు పలువురు మత్స్యకారులు ఉన్నారు.

### దెయ్య ం చేపలు:

ఈ చేపలు చాలా గట్టి శరీరంతో పట్టుకుందామంటే గుచ్చుకునే సూదుల్లాంటి బలమైన ముల్లులు కలిగి ఉంటాయి. ఈ చేపలు పెరగడం వలన చెరువులు ప్రాణవాయువు తగ్గి మిగిలిన చేపలు చనిపోయే ప్రమాదం ఉంది.

### దెయ్యం చేపలు ప్రవేశించకుండా జాగ్రత్తలు:

చెరువులో నీటిని నింపేటప్పుడు చిక్కని మెస్‌లను ఉపయోగించాలి. ఒక వేళ ఈ చేపలు ప్రవేశిస్తే తరువాత పంట కోసం పూర్తి స్థాయిలో నెర్రెలు వచ్చేలా చెరువును ఎండబెట్టాలి. నిపుణుల సూచనలు పాటిస్తూ కలుపు చేపల మందు వినియోగించడం ద్వారా వీటిని అరికట్టే అవకాశం ఉందన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**- కోర్టు కేసుల్లో శిక్షల శాతం మరింత పెరిగేలా కృషి చేయాలి**

**-జిల్లా పోలీస్ అధికారి అపూర్వరావు**




*మిర్యాలగూడ క్రైం,మార్చి 23 ప్రభాతవార్త*

సమాజంలో పౌరులందరు శాంతియుత జీవనం గడిపేందుకు కృషి చేయాలని, అందుకు విరుద్ధంగా శాంతిభ్రదతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీస్ అధికారి కె.అపూర్వరావు అన్నారు. గురువారం మిర్యాలగూడ సబ్‌డివిజన్ కార్యాలయంలో పోలీస్‌అధికారులతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో అమె మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరిస్తూ వాటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దీర్ఘకాలింగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వాటిపై నిరంత పర్యవేక్షణ చేయాలని, కొత్త కేసులతో పాటు పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించి వాటిని తగ్గించే విధంగా అన్ని స్థాయిల అధికారులు పనిచేయాలన్నారు. వివిధ కేసుల్లో శిక్షల శాతం తగ్గించేందుకు న్యాయాధికారులతో చర్చించి కేసుల పురోగతి, విచారణలో అధికారులందరు చురుకుగా పనిచేయాలన్నారు. నేర నియంత్రణలో భాగంగా సొసైటీ ఫర్ పబ్లిక్ సెఫ్టీలో భాగంగా సిసి కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక అక్రమరవాణా, ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రతపై అవగాహన సమావేశాలు నిర్వహించడంతో పాటు పిడిఎస్‌పి బియ్యం అక్రమ నిల్వలు, రవాణాను అరికట్టి, అక్రమ గంజాయి రవాణా, పేకాట, మటాకలు, దొంగతనాల నియంత్రణపై రాత్రిపూట గస్తీలు పెట్టాలన్నారు. రానున్న రంజాన్, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి పండుగలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని, మతవిద్వేషాలు రెచ్చగొట్టే చర్యలపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్‌పి వెంకటగిరి, సిఐలు రాఘవేందర్, ముత్తినేని సత్యనారాయణ, నర్సింహారావు, గాంధీనాయక్, నాగరాజు, ఎస్‌ఐలు నర్సింహ్మగౌడ్, ముత్యాల రాంమూర్తి, కోటేష్, గుండా శోభన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల అభివృద్ధి కెసిఆర్ కృషి

*తిరుమలగిరి 23 ప్రభాతవార్త*



భారతదేశంలో ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలో దీనదయాల్ ఉపాధ్యాయ పంచాయితీ రాష్ట్రస్థాయి పురస్కార 2021/22 అవార్డుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ చిన్న తండాలను గ్రామపంచాయతీలు చేసి వాటి అభివృద్ధి కోసం సిసి రోడ్ల కోసం గ్రామపంచాయతీలకు 15 లక్షలు, తండాలకు 10 లక్షలు ఇచ్చిన ఘనత కెసిఆర్‌దేనని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోనే పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు నిధులు మంజూరు చేసి పల్లెలను అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం కల్పించారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన జాతీయ ఉపాధిహామి పథకానికి 1200 కోట్లు కేంద్రం నిలుపుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. అర్వపల్లిలోని శ్రీ లక్ష్మినరసింహ్మా స్వామి ఆలయానికి ఐదు కోట్ల రూపాయలు మంజూరయ్యాయని చెప్పారు. తుంగతుర్తిలో వంద పడకల ఆసుపత్రికి ప్రభుత్వ అనుమతి లభించిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అందరూ పార్టీలకతీతంగా సహకరించాలని చెప్పారు. ఈ సందర్భంగా తొమ్మిది అంశాలలో గ్రామాలను ఉత్తమంగా తీర్చిదిద్దిన గ్రామపంచాయతీలకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగందర్, జిల్లా అదనపు కలెక్టర్ మోహన్‌రావు, డిపిఓ యాదయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా కో ఆర్డినేటర్ రజాక్, స్థానిక ఎంపిపి స్నేహలత, జడ్పిటిసి దూపటి అంజలి, ఎంపిడిఓ ఉమేష్‌చారి, ఎంపిఓ మారయ్య, తొమ్మిది మండలాల ఎంపిడిఓలు, సర్పంచ్‌లు, జడ్పిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ప్రాముఖ్యతను తెలియజేయాలి: ఎస్పీ

*నడిగూడెం, మార్చి 23 ప్రభాతవార్త*



గ్రామాల్లో అపరిచితుల సమాచారాన్ని సేకరించేందుకు గాను ప్రజలతో మమేకమవ్వాలని, సిసి కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆయన తనిఖీ చేసిన అనంతరం మాట్లాడారు. పోలీసుల కవాతు, యూనిఫామ్, కిట్ సామాగ్రిని పరిశీలించారు. స్టేషన్ రికార్డులు, కేసుల స్థితిగతులు, నమోదు, ఫంక్షనల్ వర్టికల్ అమలు తదితర అంశాలను పరి:శీలించారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలున్నా అధికారుల దృష్టికి తేవాలన్నారు. ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఒత్తిడి లేకుండా పనిచేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ కమ్యూనిటీ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరం ఉన్నందున వాటి ప్రాధాన్యతను ప్రజలకు వివరించి చైతన్యపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ ఎం. ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను మాత్రమే ప్రధాని దృష్టికి తసుకువెళ్ళాను

*నార్కట్‌పల్లి, మార్చి 23 ప్రభాతవార్త*



తన నియోజకవర్గంతోపాటు తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న పటు సమస్యలను దేశ ప్రధాని నరేంద్రమోదీ దృష్టికి తీసుకువెళ్ళి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టవలసిందని వినతి పత్రం అందించానని, దీనిలో ఎటువంటి రాజకీయాలతకు తావులేదని భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.ఎల్బీ నగర్ నుండి హయత్ నగర్ వరకు మెట్రో రైలు విస్తరణ, జనగాం వరకు ఎంఎంటిఎస్ ఫేజ్ -2 విస్తరణ, నియోజకవర్గం పరిధిలోరి రోడ్ల విస్తరణ, హైద్రాబాదు -విజయవాడ జాతీయ రహదారిని ఆరు లైన్ల పనులు, చేనేత కార్మికుల సమస్యలు, వారి సౌకకర్యాలపై వినతి పత్రం అందజేయడంతో పాటు ఆయా విషయాలను కూలంకశంగా వివరించడంతో పాటు ఇటీవలి వడగండ్ల వానతో నష్టపోయిన తెలంగాణ రైతులను ఆదుకోవాలని ఆయనను కోరినట్లు తెలిపారు.అధికారికంగా నే ఈ భేటి జరిగింది కానీ ఇందులో ఎటువంటి రాజకీయ చర్చలు జరుగలేదని ఆయన స్పష్టం చేశారు.చిర్చించిన అన్ని విషయాలపై ప్రతిపాదనలపై ప్రధాని సానుకూలంగా స్పందిం చారని, త్వరలోనే వాటి అమలు చేపట్టే సూచనలను చేశారని ఆయన అన్నారు.

# జనచైతన్య యాత్రను

## జయప్రదం చేయాలి

*చిట్యాల, మార్చి 23 ప్రభాతవార్త*




ఈ నెల 27న చిట్యాలకు చేరుకునే జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు.. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 17న వరంగల్‌లో బయలుదేరిన జన చైతన్య యాత్ర ఖమ్మం జిల్లాలో పర్యటిస్తూ 27న నల్లగొండకు చేరుకుంటుందన్నారు. ఈ సభను ప్రజలు, కార్మికులు, ప్రజాతంత్రవాదులు, ప్రజాసంఘాలు కలిపి జయప్రదం చేయాలన్నారు. ఈ సందర్భంగా జనచైతన్య యాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, ఆరూరి శ్రీనివాస్, పామనుగుల్ల అచ్చాలు, శీల రాజయ్య, రుద్రారపు పెద్దులు, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, మాదరబోయిన వెంకన్న, మేడి సుగుణమ్మ, చిరబోయిన వెంకన్న, జిట్ట స్వామి, అవిశెట్టి నర్సింహ, చంద్రమౌళి, వెంకట్‌రెడ్డి, తిరుపతి, బద్దుల మమత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న అక్రమ అరెస్టు అప్రజాస్వామికం

*చిట్యాల, మార్చి 23 ప్రభాతవార్త*

ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అరెస్టును బీసీ విద్యార్థి సంఘం ఖండిస్తుందని, భేషరతుగా వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీ రాందేవ్ అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై క్యూ న్యూస్ ద్వారా వెలుగులోకి తెస్తూ వాటి పరిష్కారానికి మార్గాలు అన్వేషిస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను సంఘటితం చేస్తూ కెసిఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాలను లేవనెత్తితే పోలీసులతో అక్రమ అరెస్టులు చేయిస్తారా అని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతుల మీద దాడులు మానుకోవాలన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి మార్చి 23 ప్రభాతవార్త*



ఉగాది పర్వదినం సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మినరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ లయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.